## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:107 | గురువారం నవంబర్ 13 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## అమృత్ పథకం నిధులు విడుదల చేయండి

### నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి నారాయణ

దిల్లీ: దిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ.. ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. మున్సిపల్ శాఖకు సంబంధించి కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధుల కేటాయింపు, విడుదలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. అమృత్ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి నారాయణ విజ్ఞప్తిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

# దిల్లీ పేలుడు ఘటన..

### బాధితులకు ప్రధాని మోదీ పరామర్శ

- దిల్లీ ఎర్రకోట సమీపంలో కారు పేలుడు ఘటనలో గాయపడిన వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు.
- భూటాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వెంటనే నేరుగా ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లారు.
- గాయపడిన వారితో మాట్లాడి, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
- క్షతగాత్రుల పరిస్థితిని అక్కడి వైద్యులు ప్రధానికి వివరించారు.

మిగతాది 2లో






# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు




- వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం
- ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి
- ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు
- గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు... బిల్లులు పెండింగ్ పెట్టారు
- కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని కాదు... మంచిని చూడండి
- అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు... వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి



2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. 2లో

## కళ తప్పిన చాందినీ చౌక్..

### రూ.కోట్లలో వ్యాపారాలకు దెబ్బ!




2లో..



## కాళేశ్వరం పునరుద్ధరణకు కసరత్తు

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్: మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

2లో..

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హాల్‌చల్..

### పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు!



2లో..



2లో..

## స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధం: మంత్రి శ్రీధర్‌బాబు

# నమో అంటే..

## నాయుడు, మోదీ కలయిక: ఏపీ మంత్రి లోకేశ్

- బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
- పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు.
- సీఎం చంద్రబాబు, వేగవంతమైన ప్రక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు.



2లో..

# మంత్రి సీతక్క గారి సమక్షంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారి జన్మదిన వేడుకలు..



**జన సముద్రం ప్రతినిధి తాడ్వాయి మండలం నవంబర్ 12**
తేదీ:12-11-2025 నాడు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారి పుట్టినరోజు సందర్భంగా మేడారం సమ్మక్క సారలమ్మ దీవెనలతో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క గారు..
వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలులితెలిపారు

# ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12)**
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం నేడు రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం నాడొక ప్రకటనలో తెలిపారు.నేడు నిర్వహించే గ్రీవెన్స్,ఉద్యోగవాణి కార్యక్రమం ఉండదని,ప్రజలు,ఉద్యోగులువారి యొక్క సమస్యల పై దరఖాస్తులను ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.



# నమో అంటే..

## నాయుడు, మోదీ కలయిక: ఏపీ మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి
దిల్లీ: నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన ప్రక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు.
“పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి” అని లోకేశ్ తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై భారీగా పెనాల్టీ: మంత్రి పొన్నం



హైదరాబాద్: రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి.. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠినచర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ఠం చేసి.. నిరంతరం తనిఖీలు చేపట్టేవిధంగా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను రూపొందించిందన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన రవాణాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులకు మంత్రి వివరించారు.
“ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రతి రోజూ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. ఓవర్‌లోడ్‌తో వెళ్లే, నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలకు అదనపు పెనాల్టీతోపాటు వాటిని సీజ్ చేసేలా చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. గత నెలలో రద్దయిన చెక్‌పోస్టుల వద్ద పనిచేసిన సిబ్బందిని కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పనిచేసేలా ఆదేశాలు జారీ చేశాం. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ మార్గదర్శకాలను విడుదల చేశాం”అని మంత్రి తెలిపారు. గత వారం చేవెళ్ల బస్సు ప్రమాదం అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై తీసుకున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వారం రోజుల వ్యవధిలో 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి మహిళా ఆటోలకు అనుమతులు ఇచ్చేలా కార్యాచరణ తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇన్నోవేటివ్ కార్యక్రమాలు రూపొందించాలని పేర్కొన్నారు.

# దిల్లీ పేలుడు ఘటన..

మొదటి పేజీ తరువాయి
**బాధితులను పరామర్శించిన దృశ్యాలను ప్రధాని ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ.. దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి, ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. దాడి కుట్రదారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని భూటాన్ పర్యటన సందర్భంగానూ ప్రధాని హెచ్చరించారు.**
**కేంద్ర సంస్థలు దర్యాప్తును ముమ్మరం చేశాయని, దాడికి కారణాలను త్వరలో వెల్లడిస్తారని తెలిపారు.**
దిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న కారు పేలుడు ఘటనలో (%ణవశ్రీష్ట్రఱ దీశ్రీఖర%) గాయపడిన వారిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న వెంటనే నేరుగా ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లారు. గాయపడిన వారితో మాట్లాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. క్షతగాత్రుల పరిస్థితిని అక్కడి వైద్యులు ఆయనకు వివరించారు.బాధితులను పరామర్శించిన దృశ్యాలను ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. “దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం” అని హామీ ఇచ్చారు. కాసేపట్లో ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.
బాంబు దాడి కుట్రదారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని భూటాన్ పర్యటన సందర్భంగానూ ప్రధాని మోదీ హెచ్చరించిన విషయం తెలిసిందే. కేంద్ర సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని, దాడికి కారణాలను అధికారులు త్వరలో వెల్లడిస్తారని తెలిపారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# కళ తప్పిన చాందినీ చౌక్..

మొదటి పేజీ తరువాయి
దిల్లీ అంటే గుర్తొచ్చేవాటిలో చాందినీ చౌక్ ఒకటి. దేశంలోనే అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్‌లలో ఇదీ ఒకటి. శతాబ్దాల చరిత్ర దీని సొంతం. రోజు దాదాపు 4 లక్షల మంది ఇక్కడికి వస్తుంటారని, రూ.450 కోట్లు- రూ.500 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని అంచనా. కానీ, ఇటీవల ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటనతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. మార్కెట్‌లో రద్దీ గణనీయంగా తగ్గిపోయింది. దీంతో వ్యాపారాలపై ప్రభావం పడుతోంది. అయితే, ఇది తాత్కాలికమేనని స్థానిక ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు.ఇటీవల కారు పేలుడు జరిగిన ప్రదేశం.. చాందినీ చౌక్ మార్కెట్‌కు అతి సమీపంలో ఉంది. పేలుడు అనంతరం మార్కెట్‌లోనూ భయాందోళనలు నెలకొన్నాయి. కొంతమంది శరీర భాగాలు ఇక్కడి ఓ గేటు దగ్గర పడిపోయాయని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ఈ క్రమంలోనే పోలీసులు.. ఎర్రకోటతోపాటు చాందీని చౌక్ మార్కెట్‌కు వెళ్లే మార్గాలను మూసివేశారు. జనాన్ని ఖాళీ చేయించారు. అప్పటినుంచి ఇక్కడికి వచ్చేవారి సంఖ్య భారీగా తగ్గింది. పెళ్లిళ్ల షాపింగ్ సీజన్ కావడంతో వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు సమాచారం. రూ.300 కోట్లు-రూ.400 కోట్ల మేర వ్యాపారం దెబ్బతిన్నట్లు ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ ఓ వార్తాసంస్థకు చెప్పారు.
“పేలుడు నేపథ్యంలో ఎర్రకోట వైపు నుంచి చాందినీ చౌక్‌లోకి ఎవరూ ప్రవేశించకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. అదేవిధంగా.. స్థానికంగా రవాణా సౌకర్యాలను నిలిపేశారు. మెట్రో స్టేషన్‌ను మూసివేశారు. బస్సులు నడవడం లేదు. ప్రైవేటు వాహనాలకు అనుమతి లేదు. దీంతో రద్దీ బాగా తగ్గింది. అయితే.. ఇదంతా తాత్కాలికమే. ఇది పెళ్లిళ్ల సీజన్. కాబట్టి.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత వినియోగదారులు తిరిగి వస్తారు. ఇక్కడి వ్యాపారులు సైతం ఆశావహ దృక్పథంతో ఉన్నారు” అని ఎంపీ అన్నారు.

# కాళేశ్వరం పునరుద్ధరణకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి
భారత రాష్ట్ర సమితి హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్ల - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు.

రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉద్ధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హాల్‌చల్..

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి (%ఖుఎఱ ఓఖబంష్ట్రఱఎ =వఎఎఎ%)పై కేసు నమోదైంది. మంగళవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా హాల్‌చల్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. పోలీసులు చెప్పినా వినకుండా యూసుఫ్‌గూడ వద్ద ఓ ఫంక్షన్‌హాల్లోకి అనుచరులతో ఆయన దూసుకెళ్లారని ఫిర్యాదు అందింది. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధం: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు.
“అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలి” అని శ్రీధర్‌బాబు అన్నారు

# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు




ుదటి పేజీ తరువాయి
ఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ ంద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు ుత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం.”అని సీఎం ంద్రబాబు తెలిపారు.

**త ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది**
014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను దిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 73 లక్షల మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన రూ.900 ట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత ూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ ర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని ట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా దిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును సే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ ట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర భుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని డ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం యడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి ంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా స్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి దనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు ా.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున స్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు దనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు ట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు ం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది ీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల ంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు ాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది.

ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు





తీసుకుంటాం.”అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం**
”సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామికవేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసే వారిని ఆశీర్వదించాలి.”అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరువుకు చెక్**
”నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం.”అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారధి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు

# జనరల్ బోగీలు పెంచాలి

### కిక్కిరిసి పోతున్న జనరల్ బోగీలు
### కొని రైళ్ళ లో జనరల్ బోగీలు తక్కువగా ఉండడం వలన రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణిస్తున్న జనరల్ భోగి ప్రయాణికులు



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,నవంబర్13

విశాఖ నుంచి విశాఖ మీదుగా ప్రయాణించే రైళ్లలో తగినన్ని జనరల్ కోచ్లు లేకపోవడం వలన తమంత ఇబ్బందులు పడుతున్నాం అని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,గోదావరి ఎక్ష్ప్రెస్ లో రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ ముందు ఒక జెనరలు కోచ్ వెనుక ఒక జనరల్ కోచ్ మాత్రమే పెడుతున్నారని దీని వలన తమకు ఎంతో ఇబ్బంది గా ఉంటుందని బాగా కిక్కిరిసి పోయి ఉంటుందని ఇంచు మించు సికింద్రాబాద్ స్టేషన్ వరకు రిటర్న్ చూసుకుంటే అనకాపల్లి దువ్వాడ స్టేషన్ వరకు ఇదే పరిస్థితి వుంటుంది అని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,విశాఖపట్నం తిరుపతి , కోర్బా ఎక్ష్ప్రెస్ లో కూడా తిరుపతి వైపుగా ప్రయాణించేటప్పుడు జనరల్ కోచ్లు సరిపోవడం లేదని దీని ఫలితంగా రిజ్వేషన్ కోచ్లను ఆశ్రయించాల్సి వస్తుందనీ టి టి లు తమకు ఫైన్ లు విధిస్తున్నారు అని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,గుంటూరు రాయగడ ఎక్ష్ప్రెస్ లో కూడా ఇదే పరిస్థితి ఉందని జనరల్ కోచ్ల సంఖ్య పెంచలనీ పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,విశాఖపట్నం విజయవాడ,విజయవాడ విశాఖపట్నం ఉదయ్ డబుల్ డెక్కర్ ట్రైన్ కు జనరల్ కోచ్ లను కేటాయించాలని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,, కన్యాకుమారి దిబ్రుఘాడ సూపర్ ఫాస్ట్ ఎక్ష్ప్రెస్ రైలుకు 10వరకు జనరల్ బోగీలు ను కేటాయించలని తగినన్ని జనరల కోచ్లు లేకపోవడం మొత్తం రైలు స్లీపర్ కోచ్లు తో సహా కిక్కిరిసిన ప్రయాణికులు తో తీవ్ర ఇబ్బందులు పడుతూ తాము ప్రయాణాలు చేస్తున్నాము అని ముఖ్యం గా మహిళా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,ఇప్పటికైనా రైల్వే శాఖ స్పందించి తగినన్ని జనరల్ కోచ్ లను ఏర్పాటు చేస్తారని తాము ఆశిస్తున్నాము అని పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసన గళం

జనసముద్రం న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి
నవంబర్ 12.




స్వాతంత్ర్య భారతదేశంలో కనీవినీ ఎరుగని విధంగా 17 మెడికల్ కాలేజీలను సాధించి జాతికి అంకితం చేసిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఖండిస్తూ పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేతృత్వంలో భారీ ర్యాలీ. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరు గౌతమ్ రెడ్డి మరియు వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మరియు మహిళలు రోడ్డెక్కారు.

## శ్రీరామిరెడ్డి మరణం బాధాకరం : యార్లగడ్డ

గన్నవరం: నవంబర్ 12 జన సముద్రం ప్రతినిధి సురేష్



నమ్మిన వారి కోసం కడవరకు పోరాడే మనస్తత్వం ఉన్న శ్రీరామరెడ్డి మృతి తనను తీవ్రంగా బాధించిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఉయ్యూరు శ్రీరామ్ రెడ్డి(94) మంగళవారం రాత్రి మృతిచెందగా, బుధవారం ఉదయం వీరపనేనిగూడెం గ్రామానికి చేరుకుని శ్రీరామ్ రెడ్డి మృదేహాన్ని సందర్శించిన యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రెడ్డితో తన గల అనుబంధాన్ని యార్లగడ్డ గుర్తు చేసుకున్నారు. శ్రీరామ్ రెడ్డి 2017 నుంచి తన వెంటే నడుస్తున్నారని యార్లగడ్డ తెలిపారు. పాలకేంద్ర అధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీరామ్ రెడ్డి పదవి పోయినా బాధపడకుండా తనను ఎమ్మెల్యేగా చూడాలన్న ఏకైక లక్ష్యంతో తనతోపాటు పార్టీ మారారని యార్లగడ్డ పేర్కొన్నారు. గత 60 ఏళ్లుగా రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఆయన 92 ఏళ్ళ వయసులో తన కోసం పార్టీ మారి గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన శ్రీరామ్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన యార్లగడ్డ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాదింఢ్ల మోహన్, వెంకటకృష్ణ, టీడీపీ నాయకులు కాగితాల నాగరాజు, బసంత్, షేక్ అమీర్, పుల్లారెడ్డి, నరేంద్రారెడ్డి పాల్గొన్నారు.

# విశాఖపట్నం బీచ్ రోడ్లో భారీ ఐక్యతా ర్యాలీ

జనసముద్రం న్యూస్,బీచ్ రోడ్,
విశాఖపట్నం,నవంబర్13,





భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం ఆర్ కె బీచ్ రోడ్ కాళీలమాత ఆలయం సమీపంలో ఐక్యతా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నెహ్రూ యువకేంద్రం మరియు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా శ్రీ మహేశ్వరరావు, ఉప సంచాలకులు, ఎన్వైకె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ శ్రీ భారత్, ఎంఎల్ఏ శ్రీ విష్ణువర్ధన్ రాజు, ఎంఎల్ఏ శ్రీ పల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ భారత్ మాటలాడుతూ విద్యార్థులు, యువత తమ లక్ష్యాలను సాధించడంలో కృషి చేయాలని, దేశ ఐక్యతను కాపాడాలని సూచించారు. నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సింహాచలం నగరంలోని అన్ని పిఓలు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను సమన్వయం చేశారు. సెయింట్ జోసెఫ్ ఉమెన్స్ కాలేజ్ (ఆటోనమస్) నుండి 40 మంది విద్యార్థులు డాక్టర్ కె. మాణిక్య కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ ప్రోత్సాహంతో పాల్గొన్నారు. విద్యార్థినులు వై. సాయి ప్రణతి మరియు జోష్ణ చేసిన సాంప్రదాయ నృత్య ప్రదర్శన అందరి ప్రశంసలను అందుకుంది. ముఖ్య అతిథులు వారికి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాణిక్య కుమారి మాట్లాడుతూ దేశంలో ఐక్యత, సమగ్రత అత్యవసరమని, సర్దార్ వల్లభభాయ్ పటేల్ మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లతో కలిసి భారత ఐక్యతకు విశేష కృషి చేశారని అన్నారు. ఆయన స్ఫూర్తికి గుర్తుగా భారత ప్రభుత్వం నర్మదా నది తీరంలో "స్టాట్యూ ఆఫ్ యూనిటీ"ను నిర్మించిందని వివరించారు. ర్యాలీ ఉదయం 6 గంటలకు ప్రారంభమై, వైఎంసీఏ వద్ద ఉన్న నెహ్రూ యువకేంద్రం యూత్ హాస్టల్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్ట్ శ్రీ నాగేశ్వరరావు సమన్వయం చేశారు. అనంతరం అందరూ ఐక్యతా ప్రతిజ్ఞ మరియు ఆత్మనిర్భర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వాలంటీర్లు, అధ్యాపకులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని సర్దార్ పటేల్ కలల భారత ఐక్యతా భావాన్ని ప్రతిబింబించారు.

## లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

### సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి..!

జనసముద్రం న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి
నవంబర్ 12.



రైతులకు లాభసాటి వ్యవసాయం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అడిగొప్పల శ్రీ లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్ నందు బుధవారం జిల్లా కలెక్టర్ సూరజ్ గనోరే తో కలసి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే పత్తికి క్వింటాలకు కనీస మద్దతు ధర, పత్తి నాణ్యత వంటివి తెలిపే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి కనీస మద్దతు ధర రూ. 8, 110 నుంచి ప్రారంభమవుతుందని, కొనుగోలు విషయంలో అంతా పారదర్శకంగా జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి, మాచర్ల మార్కెట్ యాడ్ చైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ఐకెపి సెంటర్ ను వెంటనే ప్రారంభించాలి...

### తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన రైతు సంఘం మండల నాయకులు..

దామరచర్ల మండలం.నవంబర్ 12. (జనసముద్రం న్యూస్):



మండలంలోని ఐకెపి సెంటర్లను ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని మండల తాహాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నరహరికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు,ఇట్టి సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ లో వచ్చిన రైతులకు కనీస అవసరాలు లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తాగునీరు,కరెంటు సౌకర్యం సరిగా లేదని అకాల వర్షాలకు ధాన్యం పై కప్పే పట్టాలు సరిపడలేక అదేవిధంగా మార్కెట్ యార్డ్ మొత్తం కూడా కంప చెట్లు,పిచ్చి మొక్కలు,రాళ్లు రప్పలతో రైతులకు ధాన్యం ఎక్కడ పోసుకోవాలో తెలవక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు,అలాగే తుకాలు వేసిన ధాన్యానికి రావలసిన డబ్బులతో పాటు బోనస్ ను కూడా వెంటనే ఇచ్చే విధంగా అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేయాలని ఇక్కడ వసతులు సరిగా లేకపోవడం వలన రైతులు మిల్లర్ల వద్దకు వెళ్తే మిల్లర్లు సిండికేట్ గా మారి నిన్న ఒక్కరోజే క్వింటాల్ కు 150 నుంచి 200 రూపాయలు తగ్గించడం జరిగిందని ఈ విధంగా రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది కాబట్టి ప్రజా ప్రతినిధులు,అధికారులు వెంటనే మిల్లర్లు మరియు సహకార కేంద్రాల వారితో మాట్లాడి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని లేని పక్షంలో రైతులందరి సమీకరించి పెద్ద ఎత్తున సమరసిల పోరాటాలు చేస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు కోటిరెడ్డి,దయానంద్,ఖాజా మొహిద్దిన్,సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అడిగొప్పల అమ్మవారి సేవలో బ్రహ్మానందరెడ్డి..!

జనసముద్రం న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి
నవంబర్ 12.



దుర్గి మండలం, అడిగొప్పల గ్రామంలో కొలువుదీరిన శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి, వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి జూలకంటిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, సీనియర్ నాయకులు పంగులూరి పుల్లయ్య, గోగుల వెంకటరామిరెడ్డి, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా గణపతిహోమం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు
నవంబర్:12



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో గణపతిహోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో మాలధారణ చేసిన స్వాములు అంతా కలిసి స్వామివారి సన్నిధిలో గణపతిహోమము చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ హోమం నిర్వహిస్తున్నాము.ఉదయం 9 గంటలకు గణపతిహోమం, సూర్యనమస్కరాలు, లక్షపత్రిపూజ,అయ్యప్పస్వామి వారికి 108 రకాల ద్రవ్యాలు మరియు పుష్పములుతో అభిషేకం అలాగే ఆడవారుతో సొంతోషిమాతకు కుంకుమ పూజ చేశారు.అలాగే గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా నెలరోజులు అయ్యప్పస్వామి వారి గోత్రనామాలుతోపూజ చేయించు కున్న భక్తులు అందరికి భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో స్వాములు,అన్నదానదాతలు,ఆలయ దాతలు,గ్రామ పెద్దలు,ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## డౌనూరు పంచాయతీ బచ్చింత గ్రామంలో గృహప్రవేశ వేడుకలు.

కొయ్యూరుజనసముద్రం న్యూస్.నవంబర్, తేది 12



అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ బచ్చింత హాబిటేషన్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్షులు, బదుగు రమేష్ (ఎంపీపీ), ఎంపీటీసీ సభ్యులు,మాజీ జిసిసి చైర్మన్,ఎం. వి. వి. ప్రసాద్ కూటమి పార్టీ నాయకులు,మండల అభివృద్ధి అధికారి,హౌసింగ్ విభాగం ఏఈ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వర్క్ ఇన్స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించి ఆనందం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు మరియు అధికారులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ హౌసింగ్ పథకం ద్వారా గృహాలు అందించడం చారిత్రాత్మకమని,ఈ కార్యక్రమం గిరిజన కుటుంబాలకు కొత్త ఆశను నింపిందని తెలిపారు.

# కార్యకర్తల త్యాగాలే పార్టీకి ఘనమైన పునాది..!

**-సంస్కరణలతో మూర్తీభవించిన మహనీయులు అన్న ఎన్టీఆర్..!**
**-చంద్రబాబు విజన్ తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు..!**
**-చంద్రబాబు పాదాల సాక్షిగా జీవితాంతం రుణపడి ఉంటా..!**
**-కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి**

జనసముద్రం న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి
నవంబర్ 12






కార్యకర్తల త్యాగాలతో పునాదులు వేసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం మానుకొండ కళ్యాణమండపంలో నియోజకవర్గ టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లు, మండల, గ్రామ పార్టీల కమిటీ సభ్యులతో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి.. పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా కష్టపడి సీనియర్ కార్యకర్తలను వేదికపై ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులతో పదవీ బాధ్యత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సంస్కరణలతో మూర్తీభవించిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ..., సమాన హక్కులు రిజర్వేషన్లు కల్పించిన సంఘసంస్కర్త నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులు యొక్క త్యాగాలను పార్టీ ఎప్పుడూ మరవదని.., పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం కొవ్వొత్తి మాదిరిగా చంద్రబాబు నాయుడు కరిగిపోతున్నారని, భవిష్యత్తు తరాలకు ఆయన ఒక రోల్ మోడల్ అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ నుంచి రాజధాని, పోలవరం, రాష్ట్రానికి పెట్టుబడుల వరద వంటివి పుట్టుకొచ్చాయని, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్ట కు భూమి పూజ చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత

జన సముద్రం న్యూస్
నవంబర్, తేది 12



అల్లూరి జిల్లా, పాడేరు ఈ నెల 16 న పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జరిగే జనజాతి(గిరిజన) గౌరవ దివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిదిగ ఒడిశా రాష్ట ముఖ్య మంత్రి మోహన్ చరణ్ మాంజీ హాజరువుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి అన్నారు, బుధవారం చింతల వీధి జంక్షన్ వద్ద ప్రతిష్టించ నున్న భగవాన్ బిర్సా ముండా విగ్రహ ప్రతిష్ట స్థలం లో భగవాన్ బిర్సా ముండా ఉత్సవ సమితి సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు,ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా ఉత్సవ సమితీ ఆధ్వర్యంలో ఈనెల 16 న పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జనజాతి గౌరవ దివాస్ కార్యక్రమం నిర్భహించబోతున్నాం అన్నారు, ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి అన్ని తెగల గిరిజన ప్రతి నిధులు పాల్గొంటారని ఆన్నారు, గిరిజన స్వాతంత్ర సమర యోధులు భగవన్ బిర్సా ముండా ప్రాణత్యాగం నేటి యువ తరానికి తెలపటంకోసం 2021 లో గౌరవ ప్రధాన మంత్రి నవంబర్ 15 భగవాన్ బిర్సా ముండా జయంతి నీ జనజాతి గౌరవ దివాస్ గా ప్రకటించారాని తెలిపారు, ఈ కార్యక్రమం లో విశిష్ట అతిధులు గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవి ఎన్ మాధవ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర వైద్య ఆరోగ్యం, వైద్య విద్య శాఖమంత్రి వై సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు, కావున గిరిజన ప్రజానీకం అంత ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో భగవాన్ బిర్సా ముండా ఉత్సవ సమితి సభ్యులు సూర్యనారాయణ నాయుడు, అబ్బాయి దొర, పెనుమాక రవి కుమార్, కుడుముల వెంకటరమణ, మినుముల గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, తాంగుల సత్యవతి, కేజీయ రాణి, గుడిపాటి సుబ్బరాజు, అంగనైని ఆనంద్, ఉప్పర అశోక్ కుమార్,కొండ పల్లి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి.

**దడాల రమేష్ సర్పంచ్,యూ. చీడిపాలెంపంచాయతీప్రజలుడి మాండ్**

కొయ్యూరుజనసముద్రం న్యూస్.
నవంబర్, తేది 12



అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం యూ.చీడిపాలెం పంచాయతీ పరిధిలో గల యూ.చీడిపాలెం ఆశ్రమ పాఠశాలను స్థానిక సర్పంచ్ దడాల రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనును పరిశీలించి సక్రమంగా అందిస్తున్నారా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఉపాధ్యాయుల బోధన విధానం,డిజిటల్ క్లాసుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, వసతి గృహంలో ఆరోగ్య సంబంధిత సమస్యలు ఎదురైతే హెచ్.ఎం,వార్డెన్లు తీసుకునే చర్యలపై ఆరా తీశారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు హాస్పిటల్‌కు తీసుకెళ్లడం కోసం తరగతి సమయాలు వృథా అవుతున్నాయని,అందువల్ల వసతి గృహాల్లో ఏఎన్ఎం లేదా హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు.
సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ"గతంలో ప్రతి వసతి గృహంలో ఒక్కో ఆరోగ్య కార్యకర్త ఉండేవారని,వారు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారని,అయితే గత కొన్నేళ్లుగా నియామకాలు జరగకపోవడంతో విద్యార్థుల ఆరోగ్య సమస్యలు పెరిగాయని, గిరిజన విద్యార్థుల భద్రత దృష్ట్యా హాస్టళ్లలో తక్షణమే ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి" సర్పంచ్ అధికారులను కోరారు.ఈ విషయాన్ని తాను గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన గుర్తుచేశారు.విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఆటపాటలలో రాణించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు శ్రీను,హెడ్‌మాస్టర్ కృష్ణ,వార్డెన్ ట్రైసన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో 28వ రోజు భాగంగా కొవ్వూరి వెంకటరెడ్డి శ్రీమతి వెంకయమ్మ దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు
నవంబర్:12





తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.28వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కొవ్వూరి వెంకటరెడ్డి శ్రీమతి వెంకయమ్మ దంపతులు వారి కుమారుడు సతీష్ రెడ్డి శ్రీమతి శ్రీదేవి దంపతులు వారి మనవడు బాల వెంకట మణికంఠ మధుసూదన్ రెడ్డి శ్రీమతి జ్యోష్నా సంధ్య దంపతులు మనవరాలు పోతంశెట్టి రఘురామారెడ్డి శ్రీమతి యామని వెంకట ప్రియాంక దంపతులు
మరియు వారి కుటుంబసభ్యులతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి) మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# పేదోడి గూటికి మంగళం పాడిన ఘనుడు జగన్..!

**-మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

జనసముద్రం న్యూస్
పల్నాడు జిల్లా ప్రతినిధి
నవంబర్ 12





ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో పేదోడి గూటికి మంగళం పాడారని గత ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగట్టారు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏపీ గృహ నిర్మాణ సంస్థ, పీఎం ఏ వై అర్బన్ 2.%శీ% పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలకు అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.., టిడ్కో ఇళ్లను పాడుపెట్టి, ఐదేళ్ల ప్యాలెస్ సేద తీరిన తుగ్లక్ నేడు ధర్నాలంటూ రోడ్డుపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు.
పేదలకు స్మశానాల్లో నివేశ స్థలాలు ఇచ్చి.., పులివెందుల పాలేగాళ్ళ మాదిరిగా అంటరానితనాన్ని గుర్తు చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి, ఆర్థిక వ్యవస్థను భ్రష్టపట్టించారని ధ్వజమెత్తారు. 2029 నాటికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అందరికీ ఇల్లు నిర్మించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

## సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి..!

నియోజకవర్గంలో అర్హులందరూ సమీపంలో ఉన్న సచివాలయంలో నివేశ స్థలాలు, గృహ నిర్మాణాలకు రుణాలకి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలో పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, హౌసింగ్ డీఈ బాలు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గన్నవరం నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలి

గన్నవరం: నవంబర్ 12 జన సముద్రం ప్రతినిధి సురేష్






మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,గన్నవరం నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా గన్నవరం నియోజకవర్గంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో విజయవాడ రూరల్, గన్నవరం,ఉంగుటూరు,బాపులపాడు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ గన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై, ఉత్సాహంగా నినాదాలతో గన్నవరం ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగింది.అనంతరం,డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు.ఎమ్మార్వో ఈ వినతిపత్రాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.అనంతరం ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా చేస్తున్నారని,తెలిపారు.

# సీఎం చంద్రబాబును కలిసేందుకు వెళ్లిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 12:



రాయచోటి నియోజవర్గ పరిధిలోని చిన్నమండెంలో ప్రభుత్వం నిర్మించిన గృహాలను ప్రారంభించేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ను కలిసేందుకు బుధవారం ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సభా వేదిక వద్ద ముఖ్యమంత్రి వర్యులు వచ్చేంతవరకు వేచి చూడడం జరిగింది. భారీ సంఖ్యలో రాయచోటి నియోజకవర్గం ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఒంటిమిట్ట మండల పరిధిలోని ముఖ్య సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమ రా వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఒంటిమిట్ట మండల సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ మామిళ్ళ ఈశ్వరయ్య గంగ పేరూరు కు చెందిన కృష్ణారెడ్డి, మాధవరం గ్రామపంచాయతీ యువ నాయకులు నాగార్జున, మటం రాజు తదితరులు రాయచోటి కి వెళ్లడం జరిగింది.అలాగే రాజంపేట పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు వాణి రాజు కూడా పాల్గొన్నారు.

# హలో బిసి చలో కామారెడ్డి

## బీసీ ఆక్రోశ సభ కరపత్రాన్ని ఆవిష్కరణ బీసీసంఘం నాయకులు జనగాని లక్ష్మీనారాయణ


జనసముద్రం న్యూస్

12 నవంబర్ ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో నవంబర్ 15న కామారెడ్డి లో నిర్వహిస్తున్న బీసీ ఆక్రోశ సభ కరపత్రాన్ని బీసీ సంఘం మండల నాయకులు జనగాని లక్ష్మీనారాయణ బత్తిని శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ గతంలో కామారెడ్డి కేంద్రంగా కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి ఏటా 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా బడ్జెట్ కేటాయింపు కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి ఖర్చు మాత్రం 2068 కోట్లు చేయడం దురదృష్టకరమన్నారు జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయడం కోసం ఏ రాజకీయ పార్టీ చిత్తశుద్ధితో



వ్యవహరించడం లేదన్నారు ఈ పరిణామాల నేపథ్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో బీసీల న్యాయమైన డిమాండ్స్ అయిన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ పై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చట్టం చేసి రాజ్యాంగ రక్షణకై తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి దీని కొరకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నాయకులతో కేంద్ర ప్రభుత్వంపై చిత్తశుద్ధితో పోరాడి రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన పోరాటం చేయాలన్నారు అదేవిధంగా ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఏటా 20 వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ కు కేటాయించి చిత్తశుద్ధితో ఖర్చు చేయాలి అన్ని కార్పొరేషన్ నామినేటెడ్ పదవులలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా ఇవ్వాలన్నారు ఈ న్యాయమైన డిమాండ్ల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై బీసీ ప్రజలంతా




పోరాటానికి సిద్ధమవుతూ కామారెడ్డి లోనే బిసి ఆక్రోశ సభను నవంబర్ 15న నిర్వహిస్తున్నామన్నారు ఈ సభకు ఎల్కతుర్తి మండలంలోని బీసీ ప్రజలంతా తరలిరావాలని ఈ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు బొంకూరి రాజు, ఎల్తూరి రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రేణు కుంట్ల సాంబయ్య, దళిత నాయకులు ఎర్ర ప్రకాష్, జన్ను రమేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కనిపిస్తే కాల్చివేత నుంచి లాల్ బావుట రైతాంగ నిర్మాణం దాకా

జన సముద్రం సిరిసిల్ల ప్రతినిధి (నవంబర్ 10)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట అక్కపల్లి గ్రామానికి చెందిన పోతుల మల్లయ్య

చివరి శ్వాస దాకా ఎర్రజెండా వదలని మల్లన్న జీవితం జ్ఞాపకాల నుంచి

మామూలు గ్రామ పంచాయతీగా అక్కపల్లి అప్పట్లో రైతు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతం సుదీర్ఘకాలం ఎల్లారెడ్డిపేట మండలం లో నివసిస్తున్న నిరుపేద యాదవ కుటుంబం, కుటుంబాని కంటే ఎక్కువగా సమాజాన్ని ప్రేమించిన మనిషి పోతుల మల్లయ్య జీవితమంతా సమాజానికి ఇచ్చి నిస్వార్ధంగా ప్రజల కోసం బతికిన కార్మిక నాయకుడు 86 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారు 2 వర్ధంతి సందర్భంగా అమరుడు పోతుల మల్లయ్య జీవన నేపథ్యంపై ప్రత్యేక కథనం ఈ నేలపై తమ నిస్వార్ధమైన త్యాగంతో ఎందరో కమ్యూనిస్టు యోధులు భవిష్యత్ తరాలకు వెలుగు బాటలు చూపిస్తూ చీకట్లోనే కరిగిపోయారు. అడుగడుగునా పేదరికం తమ జీవితం చుట్టూ కమ్ముకున్న తమకంటే సమాజాన్ని ఎక్కువగా ప్రేమించి నమ్మిన ఆశయం కోసం నిలబడ్డ ఎంతోమంది అమరుల త్యాగాల నేలపై ఈతరం నిలబడ్డది చరిత్ర రికార్డుల్లో కూడా కనిపించని యోధులెందరో. ఈ మట్టిని తడిమి చూస్తే వాళ్ల జ్ఞాపకాల పలకరింపులతో మనతో మాట్లాడుతున్న అనుభూతి కలుగుతుంది తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పసుల రాంరెడ్డి అలియాస్ (నర్సింహారెడ్డి) నిర్మాణంలోనూ సిరిసిల్ల ప్రాంతంలో అనేక రైతాంగ పోరాటం,ఉద్యమాల నిర్మాణంలో కీలకంగా పనిచేసిన పోతుల మల్లయ్య గురించి తెలుసుకోవడం అంటే మన చరిత్ర మనం కలబోసుకోవడమే

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్ మండలం



అక్కపల్లి లో జన్మించిన మల్లన్న ఇదే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల గ్రామానికి చెందిన పసుల రాంరెడ్డి ఈ ప్రాంతంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో అనేక రైతాంగ కుటుంబాలు పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలస బాట పట్టాయి అట్లా మల్లయ్య రైతాంగ కార్మికుల హక్కుల కోసం ఆ కాలంలో అనేక కార్మికుద్యమాలను నిర్మాణం చేశారు అక్కడ నుంచి కూడా వలస వెళ్లక తప్పని పరిస్థితి అట్లా మహారాష్ట్రలోని బొంబాయి కి ప్రయాణమయ్యారు అక్కడ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు రూపొందించి తాను పోరాటాలలో భాగమై సాగరు ఆనాటి పాలకులు మల్లయ్య ను కట్టడి చేయడం కష్టంగా మారింది నిర్భయంగా కార్మికుల పక్షాన ఉద్యమిస్తున్న మల్లయ్య ను ఆనాటి పాలకులు కనిపిస్తే కాల్చివేత ఆర్డర్ జారీ చేయడంతో అనివార్యంగా తిరిగి కుటుంబంతో కలిసి రావాల్సిన పరిస్థితి వచ్చింది

సిరిసిల్ల పాత తాలూకా పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట ప్రభావం తీవ్రంగా ఉన్న సమయం అప్పటికే కోరుట్ల మండలం తో పాటు అనేకమంది కమ్యూనిస్టు నాయకులు పోరాటాలు తలమునకలై ఉన్నారు మల్లయ్య పోరాటాలలో తాను ఒక్కడై నడిచాడు నర్సింహారెడ్డి కి కొరియర్ గా పనిచేస్తు పీపుల్స్ వార్ పార్టీ కి అజ్ఞాతంలో ఉంటూ పార్టీకి సహకరిస్తూ వచ్చారు, సిరిసిల్ల ఎల్లారెడ్డి పేట లోని అనేక ప్రాంతాల్లో బహిరంగంగా ఎర్రజెండాలు ఎగురవేస్తూ ప్రజలను పోరాటం వైపు నడిపించారు కొద్ది రోజులపాటు జైలు జీవితాన్ని గడిపిన ఎర్రజెండా వీడవలేదు

సాయుధ పోరాట విరమణ తర్వాత సిరిసిల్ల ప్రాంతంలో ఎన్నో కార్మికోద్యమాలు నిర్మాణం చేశారు చితికిన రైతుల బతుకుల్లో వెలుగులు నింపాలని మల్లన్న అప్పట్లో 1978 లోలాల్ బావుట రైతాంగ కార్మిక సంఘం నిర్మాణంలో కీలకంగా పని చేశారు అప్పటికి సిరిసిల్ల రైతాంగ కార్మికుల పక్షాన నిలబడ్డ తొలి నిర్మాణం కూడా అదే బీడీ కార్మిక సంఘాలతో పాటు అనేక సంఘాల నిర్మాణంలో మల్లయ్య ముందు వరసలో ఉన్నారు ప్రత్యేకంగా మల్లయ్య తరంలో ప్రజలను సమీకరించేందుకు ప్రత్యేకమైన విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారు రైతులను సమీకరించడం కోసం ఆనాడు సిరిసిల్ల ఏరియాలో ప్రచారం నిర్వహించేవారు రైతాంగ మందరం ఒకచోట చేరే వారమని ఆనాటితరం జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు పేదలకు నివేషణ స్థలాలు పంపిణీ కోసం జరిగిన పోరాటంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో కూడా మల్లయ్య ప్రత్యేకంగా నిలబడ్డారు

తన జీవితకాలమంత ఎనాడు తన గురించి తన కుటుంబం గురించి పట్టించుకోని మల్లయ్య రైతాంగ పోరాట యోధుల స్తూపం నిర్మించాలన్న కల నెరవేరకుండానే 18 నవంబర్ 2022 న పేదరికంలో 86 ఏళ్ల వయసులో కన్నుమూశారు అణిచివేత పై ఎగసి పడుతున్న పోరాటాలు కామ్రేడ్ మల్లయ్య చరిత్రను గుర్తు చేస్తూనే ఉంటాయి మల్లన్నకు వినమ్రంగా విప్లవ జోహార్లు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన జోనల్ స్థాయి గిరిజన క్రీడా ఉత్సవాలు





### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గెడెం నగేష్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 12

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, బోథ్, ఆదిలాబాద్ మరియు ఉట్నూర్ డివిజన్ ల నుంచి వచ్చిన గిరిజన ఆశ్రమ పాఠశాల బాలబాలికలకు బెస్ట్ ఆఫ్ లక్ తెలిపిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , అదిలాబాద్ ఎంపి గేడం నగేష్, ఐ టి డి పిఓ యువరాజ్ మర్మట్ ఐ టి డి ఎ ఉట్నూర్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలు 2025 ఉట్నూర్ లోని కొమురం భీం కాంప్లెక్స్ లో ఈ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆటలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలను సొంతం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని విద్యార్థులు చదువుపైనా, ఆటల పైన శ్రద్ద కనబరిచి అన్నింటిలోనూ ముందుండాలని, క్రీడల్లో రాణించే వారికి ఎక్కువగా తెలివితేటలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ డి డి జాదవ్ అంబాజీ, పార్థసారథి,ఐ టిడిఏ ఇఇ జాదవ్ తనాజీ, 4 డివిజన్ ల నుంచి వచ్చిన విద్యార్థులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షం పడినప్పుడల్లా ఆ గ్రామానికి రాకపోకలు బంద్

### నాలుగు కానల బ్రిడ్జి నిర్మించండి

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 12)



వర్షాలు పడినప్పుడల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామానికి రాకపోకలు బందు అయ్యి ప్రతిసారి గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు వర్షా కాలంలో రాయిని చెరువు కంచర్ల వెంకట్రాయిని చెరువు అల్మాస్ పురంలోని రంగ చెరువు ఈదుల చెరువులు అలుగులు దుంకినప్పుడల్లా వరద నీరు పొంగి ప్రవహించడంతో అక్క పెల్లి వాగు రెండు మూడు రోజులపాటు దాటనివ్వదు దీంతో ఆ గ్రామానికి రాకపోకలు బంద్ అవుతాయి దీంతో గ్రామస్తులు అల్మాస్పూర్ దుమాల గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి అక్క పెల్లి గ్రామము ఏర్పాటు నాటి నుండి నేటి వరకు వాగు పై బ్రిడ్జి లేక ఇబ్బందుల పాలు అవుతున్నామని ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము నాలుగు కానల బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణము పూర్తి చేయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ భూమిరెడ్డి మాదాస్ బాబు. ఫోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొప్పుల రవీందర్ రెడ్డి. బిజెపి పార్టీ నాయకులు గోంగూరి ప్రదీప్ రెడ్డి మానుక కుమార్ యాదవ్ అక్క పెల్లి గ్రామస్తులు కోరుతున్నారు,

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 12 జన సముద్రం జిల్లా ప్రతినిధి






జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10లక్షలతో భూపతి పూర్ గ్రామంలో 15 లక్షలతో, వద్దే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో,కట్కాపూర్ గ్రామంలో 10 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున,ఎంపీడీఓ చిరంజీవి, ఎంపీవో సుష్మ,ఏ ఈ ప్రసాద్,పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి రాజలింగం ముత్యం రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,గన్నేరాజిరెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ నాయక్,అచ్యుత రావు,ముకీద్ ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, రాజమౌళి జక్కులచంద్ర శేఖర్ రవి ముద్దసాని రాజమౌళి రమణ రావు జాన గోపి రాజేశం అనుపురం శ్రీనివాస్ నర్సయ్య శ్రీనివాస్ మాజీ పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి,మోహన్ రావు,రవి గౌడ్ రాజేందర్ రెడ్డి రాజు మహేష్ లక్ష్మణ్ మల్లేశం రాజు ఆంజనేయులు అధికారులు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు పై రాజకీయాలు చెయ్యద్దు

జన సముద్రం తాడ్వాయి మండల ప్రతినిధి సుధాకర్ నవంబర్ 12



ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలోని మేడారం లో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ అట్లూరి లక్ష్మణ్ పర్యటన సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన మంత్రులు అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రులుమంత్రి సీతక్కసమ్మక్క, సారలమ్మ, పగిడిద రాజు, గోవిందరాజులు అంటే మా సీఎం మంత్రులు, మాకు ఉండేది బంధం, బాధ్యతా,భక్తి, భావోద్వేగం అందుకే నిష్టతో, చిత్తశుద్ధితో మేడారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి మహా మేడారం జాతరలోపూ అన్ని పనులు పూర్తి చేస్తాం చిత్తశుద్ధి, బాధ్యతతో అధికారులు నిరంతరం పనిచేస్తున్నారు సమ్మక్క సారలమ్మల విశ్వాసం, ఆదివాసుల అస్తిత్వం, ఆత్మగౌరవం, భక్తులు కోరికలు కొంగుబంగారం లా తీర్చే తల్లుల ఘన కీర్తిని ప్రపంచానికి పది తరాల్లో నిలిచిపోయేలా పనిచేస్తున్నాం అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు సలహాలు ఇస్తున్నాము మిషన్ లాగా 90 రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నాము నిర్ణీత గడువు లోపు పనులు పూర్తి చేస్తాం సమ్మక్క సారలమ్మ చాలా పవర్ఫుల్ ప్రతిపక్షాలు, కొన్ని రాజకీయ పత్రికలు దేవుని మీద రాజకీయాలు, తప్పుడు వార్తలు రాయడం సరికాదుఈ ప్రాంత గొప్పతనాన్ని చాటేలా పనులు కొనసాగుతున్నాయి గత ప్రభుత్వము 10 కోట్లతో చెక్ డ్యాములు కట్టి వాటిని కూల్చడానికి కోటి రూపాయలు ఖర్చు చేసింది కానీ మా ప్రభుత్వం అలా కాదు.. పెట్టిన ప్రతి రూపాయి శాశ్వతంగా నిలిచిపోయేలా కృషి చేస్తున్నాం ఈ ప్రాంత బిడ్డలుగా ఆ జాతి బిడ్డలుగా బాధ్యతగా పనిచేస్తున్నాంఅధికారం కోసం అలంకారం కోసం కాదు మా అస్తిత్వము ఆత్మగౌరవం కోసం భక్తుల విశ్వాసం కాపాడడం కోసం పది తరాలు నిలిచిపోయేలా పనులు జరుగుతున్నాయి మరొక వారం రోజుల్లో పనుల అభివృద్ధి మీకే కనిపిస్తుంది దేవుడి దగ్గర తప్పుడు ప్రచారాలు వద్దు రాజకీయాలు వద్దు ప్రకృతి దేవతలు సమ్మక్క సారలమ్మలు బంగారు పతివరు లేకున్నా కోట్ల మంది భక్తులు సందర్శించుకుంటున్నారంటే అది భక్తుల విశ్వాసం ఆ విశ్వాసాలను ఎత్తిపట్టే విధంగానే పనులు కొనసాగుతున్నాయి ఆదివాసుల అస్తిత్వం, భక్తుల నమ్మకం, వనదేవతల త్యాగం చరిత్ర సీఎం ఆదేశాల మేరకు పనులు పూర్తి చేస్తాం

# గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

## సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాట కార్యక్రమాలు టీపీటీఫ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 12





మహబూబాబాద్ జిల్లా లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీపీటీఫ్ ఆధ్వర్యంలో మూడు దశల పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా మహబూబాబాద్ మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మహబూబాబాద్, గిరిజన ఆశ్రమ పాఠశాల పత్తిపాక, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల మహబూబాబాద్, ముత్యాలమ్మ గూడెం, పాత రెడ్యాల ఆశ్రమ పాఠశాలల్లో టి పి టి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా పత్తిపాక ఆశ్రమ పాఠశాలలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్లకు పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని, కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లకు గత సంవత్సరం సమ్మె చేసిన నేపథ్యంలో మినిమం టైం స్కేల్ వర్తింపజేయడం, రెగ్యులరైజేషన్ ఒకటో తేదీన వేతనాలు చెల్లించడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల మహబూబాబాద్ లో ఆశ్రమ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని సందర్శించి వారి సమస్యలపై టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సమస్యలపై టీ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయా సమస్యలను పరిష్కరించడంలో వారు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు టీపిటిఎఫ్ మూడు దశలో పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. మొదటగా ఈరోజు ఆశ్రమ పాఠశాలల ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈనెల 24వ తేదీన జిల్లా కేంద్రాలలోని ఐటీడీఏ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే వచ్చే నెల 12వ తేదీన కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తుందని తెలిపారు ఈ నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, డోర్నకల్ మండల ప్రధాన కార్యదర్శి పూల్ రాజ్ నాయకులు కోడూరు శ్రీనివాస్, గునిగంటి శ్రీను, తండ హరీష్, భూముల రమేష్ తదితరులు ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 12





మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, నెల్లికుదురు మండల కేంద్రం, రామన్నగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో (255) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్స్ లో అన్ని వసతులు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండా ముందస్తు సమాచారం అందిస్తూ రైతులను అప్రమత్తం చేయాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరగా రావడం కోసం నివేదికలు పంపాలన్నారు, కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, అందుబాటులో ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ధాన్యం తరలింపు విషయంలో పూర్తి అవగాహన కల్పించాలని ఎఫ్ క్యూ నాన్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలనీ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చి లబ్ధి పొందుతారని సూచించారు,ధాన్యం రవాణా విషయంలో వాహనాలను నిత్యం సిద్దంగా ఉంచుకోవాలని, హమలీలు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, వ్యవసాయ, సహకార, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ, ఐకెపి పౌరసరఫరాలు, తహసీల్దారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ జిల్లా లక్ష్యం విజయవంతంగా నిర్వహించి, కొనుగోలను పూర్తిచేయాలని సూచించారు,అలాగే ప్యాడి,పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల విషయంలో ఇప్పటికే క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటూ కొనుగోలను నిర్వహించాలని ఆదేశించారు.కేజీబీవీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ గది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై అవగాహన కల్పించి సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పై కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు అవసరమైన విద్య బోధనలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనీ సూచించారు,ఆయన వెంట స్థానిక తహసిల్దార్ నరేష్ ,సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యం..... పోతన్నక్

## జూబ్లీహిల్స్ బైపోల్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ గెలుపుకు నాంది పోతన్నక్....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,





జూబ్లీహిల్స్ బై పోల్ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు ఖాయమని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రతో భారత్ జూడో నఫరత్ చూడో అనే నినాదంతో ఇతన ఇస్సా ఉత్తన బాగా దారితో ప్రజాస్వామ్య విధానంతో భారతదేశంలో చేసి రిజర్వేషన్లు కల్పించాలని అన్నే నినాదాన్ని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో బీసీలకు ఇవ్వాలని 42 %శాతం రిజర్వేషన్ కోసం కృషి చేస్తూ బై ఎలక్షన్లో బీసీ అభ్యర్థికి నవీన్ యాదవ్ కు ఇచ్చి బలహీన వర్గాల నినాదంతో బలం చేర్చి ఎన్నికల రంగంలో దిగడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించే విధంగా ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ లు ఎంపీలు మంత్రులు సైతం జూబ్లీహిల్స్ బై పోల్ ఎలక్షన్లో పాల్గొనడం అభినందిస్తూ బిఆర్ఎస్ కు కాంగ్రెస్లో విమర్శించి ముందు మీరు చేసే గత టిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడం భూ కబ్జాలకు పాల్పడి అవినీతి తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ కు దక్కుతుందని అన్నారు . మీరు చేసే ఆరోపణలు అర్థరహితమని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ కేటీఆర్ కు లేదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు మునుగోడు బై ఎలక్షన్ ఎన్నికల్లో వందమంది ఎమ్మెల్యేలను మంత్రులను దించినప్పుడు గుర్తుకు రాలేదా నీవు నేర్పిన విద్య అన్నట్టుగా రేవంత్ రెడ్డి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయడం ప్రజలకు జూబ్లీహిల్స్ బై పోల్ ఎలక్షన్లో ముందే 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి అభివృద్ధి నోచుకోని జూబ్లీహిల్స్ బై పోల్ ఎలక్షన్లో 180 కోట్లు అభివృద్ధి చేసి హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దడం కోసం మూసి ప్రక్షాళన చేసి ఫోర్త్ సిటీ ఏర్పాటు చేస్తూ ప్రపంచంలోనే హైదరాబాద్ మహా నగరానికి ప్రపంచ స్థాయి చరిత్ర తీసుకోవడం కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తురని కచ్చితంగా నవీన్ యాదవ్ 15వేల 25 వేల మెజార్టీతో గెలుపు తత్వమని ఈ ఎన్నికల్లో కృషిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఓటేసిన మహాశ్రయులకు ప్రజాస్వామ్యంలో ఆదరించి ఓటేసిన వాళ్ళు కృతజ్ఞతలు గెలిచిన తర్వాత కూడా ఇచ్చిన హామీలు అన్నిటిని జూబ్లీహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రాచలం కొత్తగూడెం అబ్బర్వర్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాజీ కౌన్సిలర్ రచ్చమల్ల రమేష్, ఓబిసి నాయకులు సాలూరు ఉపేందర్ కార్తీక్ యాదవ్ విక్రమ్ యాదవ్ శ్రవణ్ యాదవ్ ప్రేమ్ గౌడ్ సాయి చారి పి వినోద్ టిప్పు రాహుల్ ఫరాన్ నవనీత్ రాణి చౌదరి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చింతల సుదర్శన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12)

జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామ నివాసి రొడ్డు ప్రమాదానికి గురై మరణించిన కూతాడి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకబోయిన రాజమల్లేష్,మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు,మాజీ వార్డు సభ్యులు చిన్నగల్ల అశోక్,బిఆర్ఎస్ నాయకులు చిన్నగల్ల శంకర్,పెంటబోయిన వెంకటేష్,కూతాడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12)

జనసముద్రం న్యూస్



బీబీనగర్ పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ సుందర బాల ఆంజనేయ స్వామి దేవస్థానంలో పట్టణ వాస్తవ్యులు సతీష్ దామా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ పూజా వేడుక గురుస్వాములు సుగ్రీవ స్వామి ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లోకదాసు ఉప్పలయ్య,పెండం ప్రేమ్ దాస్,గడ్డం ఎలాజీ,బీబీనగర్ పట్టణ మరియు మండల పరిధిలోని అయ్యప్ప స్వాములు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్యామేజ్ అయిన రోడ్డును మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి నవంబర్ 13



కూకట్పల్లి 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతు బజార్ ఎదురుగా ఉన్నా డంపింగ్ యార్డ్ వద్ద డామేజ్ అయిన రోడ్డు మరమ్మత్తు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ డంపింగ్ యార్డ్ చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించే విధంగా రోడ్డును మరమ్మత్తులు చేసి వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేలా పనులు చేపడుతున్నామని తెలియచేసారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12)

జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండలం పరిధిలోని కొండమడుగు గ్రామానికి చెందిన ఎరుకల కృష్ణమూర్తి గౌడ్ తండ్రి కీర్తిశేషులు పెంటయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కనకబోయిన రాజ మల్లేష్,రంగ సుదర్శన్ గౌడ్,చిన్నగల అశోక్,జక్కి నగేష్,కడెం కుమార్,కడెం పాండు,వంశీ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.12)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు బుధవారం నాడు 190 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,నవంబర్, 13.2025

## వైస్సార్ సీపీ ప్రజా ఉద్యమాం కార్యక్రమానికి తరలి వెళ్లిన గోకవరం మండల వైసీపీ నాయకులు.



గోకవరం. జనసముద్రం న్యూస్ నవంబర్ 12.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు మరియు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కార్యక్రమం కాకినాడ రోడ్డు జగ్గంపేట శివారు కోనేటి చెరువు దగ్గర నుండి భారీ ర్యాలీగా వెళ్లి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోకవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శిలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పాటి రాంబాబు.



గోకవరం. జనసముద్రం న్యూస్ నవంబర్ 12.

గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైస్సార్ సీపీ నాయకులు, గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచం అందజేశారు. ఆయన వెంట వైసీపీ సీనియర్ నాయకులు నండూరి గంగాధర్, స్వామి ఉన్నారు.

## కిడ్నీ రాకెట్ వ్యవహారంతో మదనపల్లి గ్లోబల్ ఆస్పత్రి తాత్కాలికంగా మూసివేత




జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 12:-

కిడ్నీ రాకెట్ వ్యవహారంతో మదనపల్లి గ్లోబల్ ఆస్పత్రి తాత్కాలికంగా మూసివేత. ఇప్పటికే ఈ విషయంపై మదనపల్లి 2వ పట్టణ సిఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రమేష్ బాబు, అన్నమయ్య జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ మీడియా అధికారి దేవసిరోమణి, డాక్టర్ శ్రీధర్ బాబు,104 ఓఈ ప్రవీణ్ , డిప్యూటీ హెచ్ఈఓ రాజగోపాల్, ప్రాథమిక విచారణలో భాగంగా మదనపల్లి అపోలో డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.
అనంతరం గ్లోబల్ హాస్పిటల్ లో తనిఖీ చేసి ప్రాథమిక విచారణ ముగించారు.
అనంతరం విచారణ అధికారులు మీడియాతో మాట్లాడుతూ... ఘటనపై క్షుణ్ణంగా విచారించడం జరిగిందని, నివేదికను పై స్థాయి అధికారులకు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు మీడియాతో చెప్పుకొచ్చారు. ఆస్పత్రిని సీజ్ చెయ్యాలని అనుకున్నప్పటికీ పోలీసుల విచారణకు ఇబ్బంది అవుతుందని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.

## శ్రీవారి ఆలయంలో ముఖమండపం అంతరాలయ దర్శనం పునరుద్ధరణ.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 12 ద్వారకాతిరుమల ప్రతినిధి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఐదేళ్ల క్రితం కరోనా కారణంగా అధికారులు శ్రీవారి అంతరాలయం దర్శనాన్ని అలాగే అమ్మవార్ల ముందు నుంచి భక్తులకు సాధారణ దర్శనాన్ని నిలిపివేశారు. భక్తుల కోరిక మేరకు తాజా పరిణామాల నేపథ్యంలో ముఖమండప దర్శనం, అంతరాలయ దర్శనం నవంబర్ 27 వ తేదీ నుండి భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి వస్తుందని మరియు భక్తులరద్దీని బట్టి లఘు దర్శనము ఏర్పాటు చేయబడునని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు.

## దేవగుడి పల్లెలో పేదల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 12

రాయచోటి నియోజకవర్గం, దేవగుడిపల్లెలో పేదల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముందుగా లబ్ధిదారు హేమలత కుటుంబంతో కలిసి గృహ ప్రవేశం చేశారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.
గృహ ప్రవేశం సందర్భంగా హేమలత, ఆమె భర్త ఈశ్వర్‌కుముఖ్యమంత్రినూతనవస్త్రాలు బహుకరించారు. మరో లబ్ధిదారు షేక్ ముంతాజ్ బేగం నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. గృహప్రవేశ అనంతరం నమాజ్‌లో పాల్గొన్నారు.
ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు కూడా సీఎం నూతన వస్త్రాలు అందించారు. ఆ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి కోసం అబ్రాడ్ వెళ్లిన ముంతాజ్ భర్త మహమ్మద్ షరీఫ్ వీడియో కాల్ ద్వారా ముఖ్యమంత్రితోమాట్లాడితనసంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు సీఎంను చూసేందుకు రాగా వారిని ఆప్యాయంగా పలకరించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 12

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం దేవగుడిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ గృహప్రవేశాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు చిన్నమండం దగ్గర హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనపర్తిలో నిరసన!

**- డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రజా పోరాటం గర్జన!**
**- పీపీపీ విధానం వెంటనే రద్దు చేయాలంటూ డిమాండ్**
**- తాసిల్దార్ కి వినతిపత్రంఅందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి..**

జనసముద్రంన్యూస్:అనపర్తి,నవంబర్:12

అనపర్తినియోజకవర్గంలోవైయస్ఆర్‌సీపీసమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో భారీ ప్రజా నిరసన ర్యాలీ ఘనంగా జరిగింది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనపర్తి పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి ప్రజలు, కార్యకర్తలు వేలాదిగా హాజరై తమ వ్యతిరేకతను గళమెత్తి వ్యక్తపరిచారు,ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీలలో పీపీపీ విధానం లేదని,పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్న ఈ ప్రైవేటీకరణ చర్యలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,నిర్మాణంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీలనుపూర్తిగాప్రభుత్వఆధ్వర్యంలోకొనసాగించాలని డిమాండ్ చేశారు.అనపర్తి నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా రచ్చబండ



కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల నుండి విస్తృతంగా సంతకాలు సేకరించామనితెలిపారు.
ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందచేశారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## కార్తీక మాసం సందర్భంగా ఆశ్రమంలో అద్భుత అన్నదానం పార్ల నందిని, వెంకట శివ ప్రసాద్ దంపతులు



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ నవంబర్ 12

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలం ఎల్లాయపల్లె గ్రామపంచాయతీ ఎల్లాయపల్లె వాస్తవ్యులు ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల మాజీ ఉపాధ్యాయులు ఎన్ ఆర్ ఐ ,సౌమ్యుడు పార్ల. శంకరయ్య, లక్ష్మీదేవి, దంపతులు వీరి తనయులు పార్ల వెంకట శివప్రసాద్ పార్లనందిని దంపతులు తండ్రి బాటలో తనయులు అన్న విధంగా పార్ల శంకరయ్య పార్ల లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పార్ల వెంకట శివప్రసాద్, పార్ల. నందిని దంపతులు 12=11=2025 న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు బాల బాలికలకు అద్భుతమైన ప్రత్యేకమైన కార్తీకమాసం సందర్భంగా కల్లర్ అన్నం ఉలగడ్డ కుర్మా, పేరుగు పచ్చడి , గోంగూర, తెల్ల అన్నం, సాంబార్, రసం, పెరుగు, లడ్డు, కారా, పాయసం, అరటిపండు తో కూడిన అన్నదానం జరిపించి, క్రిందటి సంవత్సరం పార్ల శంకరయ్య కుమార్తెలు పార్ల .అరుణ పార్ల .వాణి, తండ్రి పార్ల .శంకరయ్య ద్వారా అన్నదానం జరిపించారు అలాగే బాబాయ్ పార్ల చంద్రయ్య ఎన్.ఆర్.ఐ ద్వారా అన్నదానం జరిపించారు తండ్రి పార్ల శంకరయ్య బాటలో బాబాయ్ పార్ల చంద్రయ్య బాటలో తనయులు పార్ల వెంకట శివప్రసాద్ , పార్ల నందిని దంపతులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం జరిపించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వృత్తుల మధ్యన భోజనం చేసి మంచి శుభవార్తతో మరో సంవత్సరం అన్నదానం జరిపించుటకు తమరు ముందుకు రావాలని వెంకట శివప్రసాద్, నందిని దంపతులకు కార్తీక మాసం శుభాకాంక్షలు తెలిపి వారి కుటుంబ సభ్యులకు పెద్దలు పార్ల శంకరయ్య వారికి పార్ల లక్ష్మీదేవి వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు పార్లవారి కుటుంబమునకు ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవిత కాలమంత ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు తెలిపారు .

## గోకవరం మండలంలో పీఎం అవాస్ యోజన 2.0 గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు

**- పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం**
**- పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**
**- కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**






గోకవరం. జన సముద్రం న్యూస్ నవంబర్ 12.

జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.
కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. PM అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి," అని తెలిపారు.
ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు.
– కలెక్టర్ కీర్తి చేకూరి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశాలు చేసుకుంటున్నారనీ జిల్లా కలెక్టర్ కీర్తి తెలిపారు.
సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు.
ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం లో అభివృద్ధి పరుగులు పెడుతుంది అని, సూపర్ సిక్స్ విజయవంతం గా అమలు చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇరుకు వంతెనకు మోక్షం కల్పించండి మహాప్రభు..







**- తరచూ ట్రాఫిక్ జామ్ తో నరకయాతన అనుభవిస్తున్న వాహనదారులు, స్థానికులు**
**- నూతన వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేత.**

గోకవరం జనసముద్రం న్యూస్ నవంబర్ 12.

గోకవరం ఠాణా సెంటర్, దేవిచౌక్ సమీపంలో ఉన్న అతి పురాతనమైన ఇరుకు వంతెన స్థానంలో నూతన పెద్ద వంతెన నిర్మించాలని కోరుతూ, గోకవరం బీజేపీ నాయకులు బుధవారం కామరాజు పేట గ్రామానికి విచ్చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి ముఖ ద్వారమైన గోకవరం ఇరుక్కు వంతెన వారికి ఇదే ప్రధాన మార్గం అన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత వంతెన మాటను మర్చిపోయారన్నారు. అటు ఏజెన్సీ ప్రాంతానికి ఇటు మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ఇరుకు వంతెన 100 సంవత్సరాలు పైబడి బ్రిటిష్ కాలంలో అప్పటి రవాణా వ్యవస్థకు అనుకూలంగా నిర్మించారని, ప్రస్తుతంరవాణావ్యవస్థవిపరీతంగాపెరిగిపోయిందన్నారు. ఇరుకు వంతెన మీదగా నిత్యం వేలాదిగా వాహనాలు రాకపోలు సాగిస్తున్నాయని, ప్రస్తుతం వంతెనఇరుకుగాఉండటం,శిథిలావస్థకుచేరుకోవడంతో తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని. గంటల తరబడి వంతెనపై ఇరువైపులా రెండు కీలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయని అన్నారు.
108 అంబులెన్సు అత్యవసర వాహనాలు కూడా నిలిచిపోయి, తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కనీసం కాలినడకన నడిచి వెళ్ళడానికి కూడా అవకాశం లేకపోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, ఈ ఇరుకు వంతెనపై అనేక ప్రమాదాలు జరిగి, చాలామంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అలాగేఎప్పుడు,ఎటువంటిప్రమాదంసంభవిస్తుందోనని సంభవిస్తుందోననిబిక్కు బిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో వంతెన నిర్మాణానికి పనులు ప్రారంభించి, మధ్యలోనే వదిలేసారని అన్నారు.
తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఇరుకు వంతెన స్థానంలో నూతన పెద్ద వంతెనను నిర్మించాలని వినతి పత్రంలో కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, తటికొండ సురేష్, మందపాటి సతీష్, కేబుల్ రాజు,నండూరి దుర్గారావు, కాకర దుర్గారావు, ఆదం మణికంఠ, పిల్లి హర్ష, కొలుసు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి పార్థసారథి, మంత్రి మండిపల్లి తో టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**



రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలో చిన్న మండెం మండలంలోజరిగేముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా రాయచోటికు వచ్చిన మంత్రిని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రితో కలసి మాజీ డిసిసి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పుష్పగుచ్చిమిర్చిచిన్న మండలంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా రాయచోటికు వచ్చిన మంత్రిని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రితో కలసి మాజీ డిసిసి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పుష్ప కూర్చుమిచ్చి స్వాగతం పలికారు

# రేషన్ షాపులో రేషన్ బ్యాగులు పంపిణీ....

## వనపర్తి గ్రామంలో బీటీ రోడ్డు ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణారెడ్డి





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా.**

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నూతన రోడ్డు నిర్మాణం మరియు రేషన్ షాపులో జనపనార తో తయారు చేసిన బ్యాగుల పంపిణి ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడపర్తి మాజీ సర్పంచ్ శ్రీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకూరి శ్రీకాంత్, షేక్ షా నూర్' ఎనిమినేటి శ్రీకాంత్ రెడ్డి, ముదుగుల ఆనందం జమ్మని ఇస్తారి సిలివేరు శ్రీనివాస్ పాండాల దయాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో రోడ్డు ప్రమాదం...

## ఒకరు మృతి మరొకరికి గాయాలు

**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 12**

గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం....

మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన నందిపేట హర్షిత్ (18), అతని బంధువు త్రినేష్ కలిసి ద్విచక్ర వాహనంపై హుజురాబాద్ వైపు వస్తున్నారు. సిర్సపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోకి రాగానే వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ?ప్రమాదంలో హర్షిత్, త్రినేష్ ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి వారిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నందిపేట హర్షిత్ మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కరుణాకర్ తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటాం : కంటారెడ్డి తిరుపతిరెడ్డి



**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, నవంబర్ 12, మెదక్ జిల్లా:**

చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామానికి చెందిన మంగలి లక్ష్మణ్, అనారోగ్యం కారణంగా ఈరోజు ఉదయం మరణించాడు ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం, స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానా రామకృష్ణ, సుంకరి మల్లేశం గౌడ్, ద్యాప బాబుసాగర్, కాపు కృష్ణ, మోహన్, రాజ్ కుమార్, చంద్రాగౌడ్, భాను, ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు వడ్డేమాన్ బాలిక ఎంపిక..

**జనసముద్రం న్యూస్ 12 నవంబర్ బిజినపల్లి మండలం**




బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. శిరీష ఉమ్మడి జిల్లా స్థాయిలో విద్యాశాఖ ద్వారా జరిగిన ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ 800 మీటర్ల రన్నింగ్ విభాగంలో మహబూబ్ నగర్ జరిగిన పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. మురళీ మోహన చార్యులు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీపతి విద్యార్థులను రాష్ట్రస్థాయి కి చేరుకునే విధంగా ఉన్నత శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. శిరీష ఎంపిక పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆమెను అభినందించారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్




**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12) జనసముద్రం న్యూస్:**

భువనగిరి పట్టణ పరిధిలో గల రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం బి ఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ సోమచంద్ మాట్లాడుతూ ఫార్మసీరంగం భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకమైన పాత్ర పోషిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సేవా రంగంగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా అడుగు పెట్టిన ఫార్మసీ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా చదువు లో రాణించాలని మరియు తల్లిదండ్రులు పిల్లలకు తమ అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, హెచ్ ఓ డి రాజీవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీత, ఇస్మాయిల్, పారిజాత, ప్రియాంక, అమర్నాథ్, నాగరాజు, అనిత, హైమద్, మహేష్, బాలరాజు, శ్వేత, కృష్ణ, రవీందర్ శ్రీలత, ఉమా, శైలజ. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేదల ఆస్థి

- ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు..
- మీడియా సమావేశంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**




వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. అటువంటిది గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే5కళాశాలల్లోఅడ్మిషన్లు ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పూర్తి చేస్తే.. మాజీ సీఎం జగన కు మంచి పేరు వస్తుందనేదురుద్దేశ్యంతోప్రైవేటుకుకట్టబెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించలేమని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గమని విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పుడి స్తారనే స్పష్టత లేదన్నారు వైద్య విద్య అభ్యసించాలన్న కలపై బాటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే కుట్రలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే వైఎస్సార్ సీపీ తరపున పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మెడికల్ విద్యార్థులభవిష్యత్తుఅగమ్యగోచరంగామారిందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు ప్రజలకు మేలు జరిగేలా ఉండాలన్నారు. రాయచోటి ప్రాంతానికి మంచిపనులు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

గండికోట-కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులను జగన్ హయాంలో యాభై శాతం మేర పూర్తి చేయగలిగామన్నారు.

ఈ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతసేపూ అమరావతి నిర్మాణం అంటారే కానీ, రాయలసీమ అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నమండెం మండలపర్యటన ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి 50 మందికి మించి రాకూడదని పోలీసు అధికారులు తెలిపడంతో తాము సహకరిస్తామని చెప్పామని,వారి నిబంధనల మేరకు నడుచు కున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు

స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై ప్రజలలో ఎంత వ్యతిరేకత వుందో అర్థమవుతోందన్నారు. ఈ ప్రజా నిరసనలును చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు మంచిగా సేవలు అందిస్తుంటే వాటి పేరును చంద్రబాబు మార్చాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.

రాయచోటిలో శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# సీజనల్ లైవ్‌లీహుడ్ మ్యాపింగ్ కార్యక్రమం

## ఎంపీడీవో జి రెడ్డయ్య డిపిఎం వెంకట మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం నవంబర్ 12**





లక్కిరెడ్డిపల్లి మండలంలో మండల స్థాయి సీజనల్ లైవ్‌లీహుడ్‌మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉదయన, పశు సంవర్ధక, మత్స్య రంగాలకు సంబంధించిన

జీవనోపాధిలను గుర్తించి, వాతావరణ మార్పుల ప్రభావాలను చర్చించారు.

రైతులు, మహిళా సంఘాల సభ్యులులి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికా చర్యలపై సూచనలు అందించారు.

ఈ కార్యక్రమానికి జీ రెడ్డయ్య ఎంపీడీవో వెంకటమోహన్ డిపిఎం ప్రత్యేక హాజరయ్యారు. మాట్లాడుతూ, వాతావరణ మార్పుల కారణంగా ఎండలు, అనియంత్రిత వర్షాలు వంటి ప్రమాదాలు స్థానికవ్యవసాయంపైతీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ద్వారా రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు అవలంబించేందుకుమరియుజీవనోపాధినిమెరుగుపర చుకునేందుకు సహాయం చేయడం లక్ష్యమని వివరించారు.

అదేవిధంగా, ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావాలంటే రైతులు, ప్రభుత్వ శాఖలు, మరియు భాగస్వామ్య సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంటల నిర్వహణ మరియు విపత్తు సిద్ధతకు సంబంధించి సమయానుకూల వాతావరణ సూచనలు స్థానిక స్థాయి ప్రణాళికలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖలు

సమన్వయంతో పనిచేసి వాతావరణ సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ బెంజర్ ,ఏవో రాజకుమారి , సింధూరి , హార్టికల్చర్ ఆఫీసర్, ఏపీ ఓ, తిరుపాల్, నీరాజన్ , నరసింహారెడ్డి , చందన, యశోద , హాజరయ్యారు. కార్యక్రమాన్ని రైతు సాధికార సంస్థ రైతు సాధికార సంస్థ ప్రతినిధులు , ప్రాజెక్ట్ బృందం సమన్వయంతో నిర్వహించారు.

# ఎమ్మెల్యే సారు గొంతు ఎండుకొస్తున్న ...గుక్కెడు నీరు ఇవ్వరా.!

- ఆర్డిటి చెరువు లీకేజ్ నీరే తమకు సేదు తీరడానికి శరణ్యంగా వైనం .
- శ్రీరామ్ రెడ్డి ట్యాంకు వద్ద మహిళలు రోడ్డుపై గంటసేపు బేతాయింపు.
- ఎంపీడీవో కార్యాలయం ముట్టడించిన మహిళలు.
- యు ఆర్ డి అధికారి హమి.
- శాంతించి వెనుతిరిగిన మహిళలు.





**కుందుర్పి, నవంబర్ 12, జనసముద్రం న్యూస్:**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో కనసవ్వ గుట్ట దర్గా కాలనీలలో గత పదహైదు ఎళ్ళుగా తాగునీటిసమస్యతోతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నా మని ఆ గ్రామస్తులు , మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమినేని, సురేందర్ బాబు సారు మీరైనా తమ గొంతు ఎండు కోస్తున్న గుక్కడ నీరు ఇవ్వరా అని ఆ కాలనీవాసులు,మహిళలుసూటిగా ప్రశ్నించారు.

తొలత మా కాలనీలలో తాగునీటి సమస్య జటిలంగా మారినఅధికారులు,ప్రజాప్రతినిధులుపట్టించుకోవడం లేదని నిరసిస్తూ శ్రీరామ్ రెడ్డి ట్యాంకు వద్ద మహిళలు కాలి బిందలును చేతబూనీ గంటసేపు రోడ్డుపై అడ్డంగా బేటాయించి నిరసన వ్యక్తం చేశారు.

తద్వారా పోలీసులు జోక్యం చేసుకొని నీటి సమస్య పరిష్కారానికి ఇక్కడ బేటా ఇస్తే సమస్య పరిష్కారం కాదని,మీరుఎంపీడీవో కార్యాలయం ముట్టడించాలని కోరారు. అక్కడ నుంచి ట్రాక్టర్ వాహనంలో 50 మంది మహిళలు, పురుషులు ఎంపీడీవో కార్యాలయం ముట్టడించారు. నీటి సమస్యను పలు ఏళ్లగా జఠిలంగా ఎదుర్కొంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోరా అని సూటిగా ప్రశ్నించారు. నీటి అడ్డడం నివారించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచు అధికారుల దృష్టికి పలమార్లు తీసుకొచ్చిన ఫలితం లేదన్నారు. ప్రజయిత సమస్యలైనా కాలనీలో తాగునీరు, రోడ్డు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, పరిశుభ్రత సౌకర్యం కల్పించాలని అధికారులును కోరుతామన్నారు. నాయకులకు తమ సమస్య పట్టదని, కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తమ వద్దకు ప్రత్యక్షమై ఓట్లు వేయాలని అడుగుతారని, తమ సమస్య మాత్రం పరిష్కరించరని మహిళలలు ఈ ఓ ఆర్ డి తో ఏక కరువు పెట్టారు. శ్రీరామ్ రెడ్డి నీటి సరఫరా సక్రమంగా కావడం లేదని ఆందోళన చెందారు. ప్రస్తుతం గ్రామంలోకి సరఫరా అవుతున్న ఆర్డిటి వాటర్ పైప్లైన్ నుంచి లీకేజీ నీరునే ఆ కాలనీవాసులు నీటి దాహార్తిని చేదు తీరుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కార్యదర్శి కళ్యాణదుర్గం శాసనసభ్యులు దృష్టికి నీటి సమస్య పరిష్కరించమని ఆకాలనీప్రజలు మొరపెట్టుకున్న స్పందించలేదన్నారు . ప్రస్తుతం వారానికో లేదా పది రోజులకు ఒకసారి ట్యాంక్‌వాటర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారన్నారు. తద్వారా తమ కాలినేల్లో ఐదు నుంచి 800 మంది ప్రజలు తాగునీటి సమస్యతో పడే ఇక్కట్లు వర్ణన తీతంగా నెలకొన్న అన్నారు.

ఆర్డిటి పైప్ లైన్ కు తమ కాలినేలకు నీటి

సరఫరాయాలే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, ఆర్డబ్ల్యూఎస్, యు ,ఓ,ఆర్ ,డి , గ్రామ కార్యదర్శి, అధికారులను డిమాండ్ చేశారు. ట్యాంకర్ నీటి సరఫరాకు ఎవరు డబ్బులు ఇవ్వొద్దని, ఎవరైనా డబ్బు అడిగితే తమ దృష్టికి చదవని ద్వారా సమాచారం చేరవేయాలని ఆయన కోరారు. ఇక మీదట నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అవసరమైతే నీ కాలనీలో బోర్ తవ్వించడానికి, ప్రత్మమాయ చర్యలు తీసుకుంటామని యుఓ ఆర్ డి మహిళలకు భరోసా ఇవ్వడంతో వారు శాంతించి వెను తిరిగారు. అనంతరం ఉప ఎంపీడీవో, హరికృష్ణ బాలాజీకి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని వారు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనసవ్వ గుట్ట, దర్గా కాలనీ లు ,మహిళలు ,ఆ గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల స్థల పరిశీలన

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (నవంబర్.12)జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపాలిటీ నేషనల్ హైవే మైసమ్మ గుట్ట దగ్గర నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల గురించి నేషనల్ హైవే రోడ్డు అథారిటీ అధికారులు స్థల పరిశీలన నిమిత్తం మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్,ఏనుగు సుదర్శన్ రెడ్డి లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి,రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,జేఏసీ నాయకులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా,ఎండి సిరాజ్,మైసమ్మ గుట్ట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,నవంబర్, 12.2025

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలి
## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి భాషిపాక పవన్




**మహబూబాబాద్ జిల్లా ప్రతి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బాలుర కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి భాషిపాక పవన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు గత కొన్ని సంవత్సరాల నుండి వెల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందిగా మారిందని వాపోయారు మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎంతమంది ఎమ్మెల్యేలు మారిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గురించి పట్టించుకునే నాధుడే ఇలా లేడని అన్నారు కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు తాజ్ నవీన్ పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మణ్ జస్వంత్ వరుణ్ సన్నీ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి అమ్ముతున్న నలుగురు యువకులపై కేసు నమోదు: మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 12**

మహబూబాబాద్ పట్టణంలో టౌన్ ఎస్ఐ టి . అశోక్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పత్తిపాకలో గల ఒక ఇంటిలో తనిఖీలు చేయగా అక్కడ నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారిపేర్లు 1) మండల సంతోష్ కుమార్, కోయచెలక గ్రామం, ఖమ్మం 2) షేక్ షకీల్ కంకరబోర్డు కాలనీ, మహబూబాబాద్, 3) గుగులోతు అనిల్, గండి తండ, కొల్లాపూర్ గూడూరు మం,, 4) ఇస్లావత్ సాయి గణేష్ ఏ గణేష్ మార్కండేయ టెంపుల్ కాలనీ, మహబూబాబాద్ అని చెప్పి వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి స్థానిక యువకులకు ఎక్కువ ధరలకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు..వారిని చెక్ చేయగా, వారి వద్ద నుంచి ఒక ప్యాకింగ్ చేసిన కవర్ ని సుమారు 85,000/- రూ,,ల విలువైన ఒక కిలో 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, నలుగురు యువకుల వద్ద నుండి 4 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

## ఇంటర్ పరీక్ష ఫీజును ఈనెల 14 లోపు చెల్లించండి: ప్రిన్సిపల్ సత్యనారాయణ



**పినపాక, నవంబర్ 12,జన సముద్రం న్యూస్.**

ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజును ఈనెల 14 లోపు లేట్ ఫీజు లేకుండా చెల్లించవచ్చని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక జూనియర్ కళాశాలలో మాట్లాడారు. రూ.100 ఫైన్ తో ఈ నెల 16 నుండి 21 వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. రూ.500తో ఈ నెల 26 నుంచి డిసెంబర్ 1 వరకు, రూ.2వేల జరిమానాతో డిసెంబర్ 10 నుంచి 15 వరకు స్వీకరిస్తారన్నారు. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు రూ.100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. జనరల్ స్టూడెంట్స్ కు రూ.630, ఫస్టియర్ ఒకేషనల్ కి రూ.870, సెకండియర్ ఆర్ట్స్ కు రూ.630, సెకండియర్ సైన్స్, ఒకేషనల్ కి రూ.870 చెల్లించాలన్నారు. సకాలంలో విద్యార్థులు ఫీజు చెల్లించాలని కోరారు. పినపాక జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. స్టడీ హవర్స్ తో పాటు, విద్యార్థుల చదువుకు ఉపయోగపడేలా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పంపాలని కోరారు.

## క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల సర్వే జరపాలి: ఎంపీడీవో సంకీర్త్.



**పినపాక,నవంబర్ 12,జన సముద్రం న్యూస్.**

ఇందిరమ్మ ఇంటి సర్వే అనేది సొంత ఇల్లు లేని పేదల కోసం చేపట్టిన ఒక కార్యక్రమం అని పినపాక ఎంపీడీవో సంకీర్త్ అన్నారు. బుధవారం పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తోందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఈ సర్వే జరుగుతుందన్నారు. సెక్రటరీలకు మొబైల్ యాప్ ద్వారా వచ్చిన పూర్తి సర్వేను పూర్తి చేయాలని కోరారు. వారం రోజుల్లో గా ఈ సర్వేను పూర్తి చేసి పూర్తి నివేదిక అందజేయాలని కోరారు.

మొబైల్ యాప్‌ను ఉపయోగించి క్షేత్రస్థాయిలో సర్వే జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపిఓ వీరభద్రస్వామి, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**జనసముద్రం న్యూస్ నవంబర్:12 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుచున్న నవంబర్12 వ తారీఖు నుండి 19 వరకు జరుగుతున్న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం అడిషనల్ కలెక్టర్ విద్యా చందన లోకల్ బాడీస్ అలాగే జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులు ఆదరణకు నోచుకోవడం లేదని కొంతమంది కుటుంబ సభ్యులు వృద్ధులను పోషణ బాధ్యతలు నిర్వహించకుండా వారిని హింసిస్తున్నారని వయో వృద్ధులకు ఉన్న చట్టం హక్కును అందరికీ తెలిసేలా ఈ వారం రోజులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వర రావు సందీప్ బ్రహ్మ కుమారి మహేశ్వరి సిడిపివోలు పద్మ లక్ష్మీ ప్రసన్న కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్ నరేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఆలయంలో దర్శనాలు బంద్.. ఎల్ ఈ డి స్క్రీన్ పైనే రాజరాజేశ్వరుడి దర్శనం

- భీమన్న గుడిలో కోడె మొక్కులకు ఏర్పాట్లు
- బుధవారం తెల్లవారు జాము నుంచి అమల్లోకి
- చురుకుగా ఆలయ అభివృద్ధిబి పనులు


**జనసముద్రం న్యూస్ వేములవాడ నవంబర్ 12**

వేములవాడ: దక్షిణ కాశీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇవాళ వేకువజాము నుంచి భక్తుల దర్శనాలను నిలిపివేశారు.

ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో.. భక్తులు ఆలయంలోకి ప్రవేశించకుండా ముందు భాగంలోని ప్రధాన గేటు వద్ద ఇనుప రేకులను అమర్చారు. ఆలయం చుట్టూ పలు ప్రాంతాలలో భక్తులు లోనికి రాకుండా ఇప్పటికే ఇనుప రేకులు అమర్చారు. భక్తుల దర్శనాల నిమిత్తం ఆలయం ముందు భాగంలో స్వామివారి ప్రచార రథం వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు.

భీమేశ్వరాలయంలో భక్తుల దర్శనాలతో పాటు కోడె మొక్కలు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు నెల రోజుల నుంచి ఆలయ పరిసరాలలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దక్షిణం, ఉత్తర భాగాలలో ప్రాకారం.. పడమర వైపు ఉన్న నైవేద్యశాల, ఆలయ ఈవో కార్యాలయం ఇప్పటికే తొలగించారు.

ఈ క్రమంలో తాజాగా ఇవాళ తెల్లవారుజామున మెయిన్ గేట్‌ను ఇనుప రేకులతో మూసివేశారు.



## నవంబర్ 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ /సంఘం(ఏఐకేఎంఎస్ )తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ నవంబర్ 12**

మహబూబాబాద్ జిల్లా లో ఈనెల 15న నల్లగొండ లో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు స్టేషన్ కేసముద్రంలో ఆవిష్కరించడం జరిగింది ఈసందర్భంగా సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకుల కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లాకు పోరాటాల ఖిల్లాగా పేరుగాంచింది ఆయన అన్నారు.అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుపుకోవడం అంటే ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేసుకొని ముందుకు వెళ్ళడమే అని ఆయన అన్నారు.



భారత దేశంలో రైతు కూలీలు, కౌలు రైతులు దోపిడీ,పీడనలనుండివిముక్తిపొందడానికిసమరశీల మైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

పాలకుల విధానాలు ఒకవైపు,ప్రకృతి వైపరిత్యాలు మరోవైపురైతులనుఆర్థికంగా ఎంతో కుంగదీశాయని, వీటివలన రాష్ట్రంలో కోట్లాది రూపాయల పంట నష్టం కలిగిందని,ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోక పోగా రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరచి అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని,పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

ఇంకా ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎస్.కె .పెద్ద మౌలాన.ఇమామ్. మౌలాన.పెద్ద హుస్సేన్.చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లల వ్యాక్సినేషన్ కు షెడ్యూల్ తప్పనిసరి: డాక్టర్ దుర్గా భవాని, డాక్టర్ శృతి.





**పినపాక, నవంబర్ 12,జనసముద్రం న్యూస్.**

పిల్లలకు వ్యాక్సినేషన్ షెడ్యూల్ తప్పనిసరి అని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి తెలిపారు. బుధవారం పినపాక జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాక్సిన్లు ఇవ్వడం అనేది పిల్లలను కేవలం వ్యక్తిగత వ్యాధుల నుంచి రక్షించడమే కాక రోగనిరోధక శక్తిని పెంచి సమాజాన్ని రక్షిస్తుందన్నారు. పోలియో, మీజిల్స్ (తట్టు), టీబీ (క్షయ), హెపటైటిస్ వంటి అనేక వ్యాధులు టీకాల కారణంగానే అదుపులోకి వచ్చాయన్నారు. అంతేకాదు ప్రాణాంతక వ్యాధుల నివారణకు రోగ నిరోధక శక్తి పెంపు ,ఆసుపత్రి ఖర్చుల తగ్గింపు, మెరుగైన బాల్యం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం టీకాలు తప్పనిసరిగా అవసరం అని వారు తెలిపారు. చిన్నారులను రక్షించేందుకు ప్రభుత్వం తప్పనిసరి చేసిన జాతీయ టీకా కార్యక్రమం గురించి ప్రతి తల్లిదండ్రి ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. టీకా షెడ్యూల్ గురించి సమీపంలో గల ఆశా కార్యకర్తను గాని, పల్లె దవాఖానాల్లో గాని సంప్రదించవచ్చు అని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి చేతులమీదుగా ట్రైనింగ్ సర్టిఫికేట్ అందుకున్న మానుకోట జిల్లా పీఆర్వో కుశల్ కుమార్ కుందోజు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 12**

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ పోలీస్ పీఆర్వో ల మూడురోజుల శిక్షణ శిబిరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి చేతులమీదుగాసర్టిఫికేట్అందుకున్నమహబూబాబాద్ జిల్లా పీఆర్వో కుశల్ కుమార్ కుందోజు.

ఈ సందర్భంగా డీజీపీ పిఆర్ఓ లను ఉద్దేశించి మాట్లాడుతూ



"ప్రజలతో పోలీసులు కలిపే వంతెనలుగా పీఆర్వో లు వ్యవహరించాలి. ప్రతి సంఘటనలో పోలీస్ శాఖ నిజమైన ప్రతిఛాయను సమాజానికి చేరవేయడం మీ ప్రధానబాధ్యత. మీమాట,మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారాన్ని సరిగ్గా, సమయానికి అందించడం ద్వారానే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుంది. సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ చాలా కీలకం" అని పేర్కొన్నారు.

అలాగే, పీఆర్వో లకు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ప్రాథమిక స్థాయిలో వినియోగించి, పోలీస్-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో పాటు వివిధ జిల్లాల పీఆర్వో లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ 'కోటి సంతకాల' ప్రజా ఉద్యమం









**అనంతపురం, జనసముద్రం న్యూస్**

ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' ప్రజా ఉద్యమం అనంతపురంలో ఉధృతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

**ముఖ్య అంశాలు:**

ర్యాలీ ప్రారంభం: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి టవర్ క్లాక్ సర్కిల్ వరకు చేరుకున్నారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ నగర ఉపాధ్యక్షులు మహాలక్ష్మి శ్రీనివాస్, పి.వి. రమణారెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతి పత్రం సమర్పణ: ర్యాలీ అనంతరం వైఎస్సార్‌సీపీ బృందం ఆర్డీఓ గారికి (రెవెన్యూ డివిజనల్ అధికారి) ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల' ప్రజా ఉద్యమానికి సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ ప్రజా ఉద్యమం ద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని,ప్రైవేటీకరణనిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది.

# ఆన్‌లైన్‌లో ఆటల వలన కుటుంబాలు జీవితాలు ఛిద్రమవుతున్నాయి

- వ్యసనమైతే నష్టపోయేది మీరో ఒక్కరు కాదు మీ కుటుంబంకూడ
- దురాశ దుఃఖానికి కారణం
- జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష
- జన సముద్రం న్యూస్ రిపోర్టర్ తో ప్రత్యేక కథనం

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ నవంబర్ 13

ఇప్పుడున్న ఆధునిక కాలంలో యువత స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి తక్కువ డబ్బుతో ఎక్కువ డబ్బు పొందాలని అత్యాశతో యువత చెడుదోవాలకు వెళ్లి ఆన్లైన్లో గేమ్లా ద్వారా వాటికి వ్యసనమై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష జన సముద్రం న్యూస్ రిపోర్టర్ తో ప్రత్యేక కథనం లో తెలిపారు.

ఆన్‌లైన్‌లో ఆటలకు యువకులే కాకుండా 50,60 వయసు వాళ్ళు కూడా బానిసలు అవుతున్నారని తెలిపారు.వాటివల్ల జీవితాలు ఛిద్రమవుతున్న అయితున్నాయని జన్నారం ఎస్ ఐ గొల్లపల్లి అనూష అన్నారు. బుధవారం రోజున జనసముద్రం న్యూస్ రిపోర్టర్ తో ఆన్లైన్ ఆటల ద్వారా నష్టపోయే వారికి చిన్న సూచనలు చెప్పారు. ఇందులో ముఖ్యంగా ఆడేవారే కాకుండా ఖాళీగా ఉన్న వాళ్లను సైతం రెచ్చగొడుతూ ఆటలోకి దింపుతున్నరు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో అమాయకులు మోసపోతున్నారు.

ఈ బెట్టింగ్ యాప్‌లను వ్యసనంగా మార్చుకుని అధిక వడ్డీలకు అప్పులు చేసి భారీ మొత్తంలో కూరుకుపోతున్నారు. బెట్టింగ్‌లకు బానిసగా మారిన యువకులు ఆత్మహత్య చేసుకుటున్నారు.

ఈ సంఘటనలు కొన్ని కొన్ని జిల్లాలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ ఘటనలతో వారి బంధువులు, స్నేహితులు ఒక్కసారిగా షాక్‌కు గురవుతున్నారు.

**పుట్టగొడుగుల్లా బెట్టింగ్ యాప్స్**

మొబైల్ ఓపెన్ చేస్తే చాలు..మట్కా 'వన్ ఎక్స్‌బెట్, మెగాపరి, మోస్ట్‌బెట్, పరిపేస, పరిమ్యాచ్, 10సీఆర్‌ఐసీ, మెల్‌బెట్, మేట్‌బెట్, 1ఎక్స్‌బెట్, బీసీ డాట్‌గేమ్, 22 బెట్స్, రాజా బెట్స్, స్టేక్ డాట్ కమ్, దఫ్నా బెట్' వంటి ఎన్నో అఫీషియల్, అన్‌అఫీషియల్




ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. యూట్యూబ్, సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో రూ.100 పెడితే రూ.1000 ఇస్తామంటూ బెట్టింగ్ యాప్స్ యాడ్స్‌పురుతో మోసం చేస్తున్నారు. చేపకు గాలం వేసినట్లు కొత్త కస్టమర్లకు మొదట్లో రూ.100 రూ.200, రూ.1000కు రూ.2000 వేలు, రూ.3000 వేలు ఇస్తూ మెల్లగా యువతను ఊబిలోకి లాగుతున్నారు.


**ఆర్థికంగా చితికిపోతున్నారు**

ప్రస్తుతం యువత పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలూఆన్‌లైన్‌బెట్టింగ్‌గేమ్స్‌లోకూరుకుపోతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువతకే పరిమితవ్వగా, ఇప్పుడు అది ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బ్యాంకర్లు.. ఇలా తేడా లేకుండా ప్రతిఒక్కరూ బెట్టింగులు ఆడుతున్నారు. అయితే ఈ బెట్టింగులు ఆడేవారిలో 99 శాతం మంది చేతులు కాల్చుకుని ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగులోభారీగాసంపాదించవచ్చనిఅనుకుంటున్నారు. అప్పులు తీర్చే అవకాశం లేక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటున్నారు.

ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి కారణాలతోపాటు ఆ యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్ ఏ విధంగా ఆడారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఇంత జరుగుతున్న బాధితులు పోలీసులను ఎందుకు ఆశ్రయించలేక పోతున్నారో కూడా విచారిస్తున్నారు.

**బ్యాన్ చేయలేని పరిస్థితి**

నిజానికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ అన్నీ ఇల్లీగల్ అని




చెప్పలేం. చట్టపరంగా గేమ్ ఆఫ్ ఛాన్స్, గేమ్ ఆఫ్ స్కిల్ అని ఉంటాయి. గేమ్ ఆఫ్ ఛాన్స్ అన్నీ దాదాపు ఇల్లీగల్. గేమ్ ఆఫ్ స్కిల్ అన్నీ దాదాపు లీగల్ అని చెప్పవచ్చు. దీంతో దేశవ్యాప్తంగా ఇలాంటి యాప్స్‌ను ఇల్లీగల్ అని ప్రభుత్వం ప్రకటించలేని, బ్యాన్ చేయలేని పరిస్థితి. ఎక్కడో జరిగే గేమ్స్ ఎలా జరుగుతున్నాయో కూడా మనకు తెలియదు. వాటిలో డబ్బులు పెట్టి ఎక్కువ మొత్తంలో కోల్పోతుంటారు. కేంద్రం ఇల్లీగల్ బెట్టింగ్స్ యాప్స్ విషయంలో నిర్ణయం తీసుకోకపోవడం కూడా ఓ కారణంగా కొందరు పోలీసు అధికారులు చెప్తున్నారు.అని అన్నారు.

**అవగాహన కల్పిస్తున్నా.. మార్పు రావడం లేదు**

యువకుడు సెల్‌ఫోన్, బ్యాంకు ఖాతాల ద్వారా బెట్టింగులకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుంటున్నామని ఆమె తెలిపారు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడటంతో బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై దృష్టి సారించాం. సైబర్ మోసాలు, బెట్టింగ్‌లలో దురాశ ఉన్నచోటే ఎదురుదెబ్బ తగులుతుంది. 1:5, 1:10 చొప్పున పైసలు ఇస్తామంటే అది మోసం చేయడమే. కెపాసిటీని మించి డబ్బులు పెడుతూ భారీగా మోసపోతున్నారు. రూ.10వేలు అయితే అదృష్టం కలిసి వస్తుందని రూ.లక్ష బెట్టింగ్ పెడుతున్నారు. కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేసుకోవాలి. ఎంత అవగాహన కల్పిస్తున్నా.. యువతలో మార్పు రావడం లేదని జన్నారం ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

# పలువురికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ కొలను శివారెడ్డి సతీమణి కీర్తిశేషులు కొలను పద్మమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బ్రాహ్మణపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గూడూరు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కొండమడుగు గ్రామ వాస్తవ్యులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్,కృష్ణమూర్తి గౌడ్ ల తండ్రి కీర్తిశేషులు ఎరుకల పెంటయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎరుకల బిక్షపతి గౌడ్,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,బత్తుల శ్రీనివాస్ గౌడ్,దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్,బండమీది బాల నరసింహ గౌడ్,ఎండి సుప్రజెంట్,ఎరుకలు మహేష్ గౌడ్,అరియ శ్రీధర్,బండమీది బలరాం గౌడ్,కెపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 13



జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామంలోని శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో 18 మంది నిరుపేద కుటుంబాలకు సుమారుగా రూ.46,000/= వేల విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశామని

ఈ సేవా కార్యక్రమాన్ని సంస్థ ఫౌండర్ అండ్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్, సేపూరి గోపాల్ తెలిపారు.

ఈ సందర్భంగా సేపూరి గోపాల్ మాట్లాడుతూ, "శివశక్తి సంస్థ 2023 శివరాత్రి రోజున స్థాపించబడింది. స్థాపననాటి నుంచీ గ్రామంలోని పేదవారి సమస్యలు, అవసరాలు కమిటీ దృష్టికి వచ్చినప్పుడల్లా వీలైనంత సహాయం అందిస్తూ, సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంది" అని అన్నారు.

అలాగే విరాళదాతలను ఉద్దేశించి మాట్లాడుతూ, "మీరు పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి శుభసందర్భాల్లో అందించే చిన్న విరాళం కూడా ఒక కుటుంబానికి ఆశాకిరణంలా మారుతుంది. మీరు అందించే ప్రతి రూపాయి ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తుంది. మీలాంటి దాతలే సంస్థకు బలం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మరింతమంది నిరుపేదలకు తోడుగా నిలుస్తాం" అని అన్నారు.

కార్యక్రమ నిర్వహణలో ఉప్పు సురేష్, ఉప్పు భూమరెడ్డి పాత్ర పోషించగా, గ్రామ ప్రజలు, విరాళదాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిఘా సంస్థల వైఫల్యమే ఎర్రకోట దగ్గర బాంబు పేలుళ్లు

## డబుల్ ఇంజన్ సర్కార్ బాధ్యత వహించాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



జనసముద్రం న్యూస్ నవంబర్:12
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

నిఘా సంస్థల వైఫల్యమే ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లకు కారణమని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరమని అన్నారు పదమూడు మంది ప్రాణాలు కోల్పోవడం అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించిందన్నారు

ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు గత పదేళ్లలో పుల్వామా పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి తాను ముందస్తు హెచ్చరికలుచేసినాకేంద్రంలోనిహోం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్లు ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారనీ గుర్తు చేశారు కేంద్ర బీజేపీ కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదండలందించేవేనని విమర్శించారు దేశ భద్రత బాధ్యత కేంద్ర హోం మంత్రిత్వశాఖదేననిఅన్నారు కనుక కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం డిల్లీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉందని అయినా దేశ రాజధానిలో జరిగిన ఉగ్రదాడిని అడ్డుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు బాంబు పేలుళ్లకు కారణమైన దోషులను శిక్షించాలని డిమాండ్ మచ్చ చేశారు

# ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు 2025

## విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 13

ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం ఐటిడిఎ ఆద్వర్యంలో కేబీ కాంప్లెక్స్ లో నిర్వహించిన జోనల్ స్తాయి క్రీడా పోటీలు ముగిసాయి , విజేతలుగా నిలిచిన ప్లేయర్స్ నీ ఎమ్మెల్యే అభినందించారు , బహుమతులు అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన జిల్లా నుండి విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడుతూ ఎందరో క్రీడాకారులు విజేతగా నిల్చిన ఉట్నూర్, నిర్మల్, బోథ్. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలోపోటీపడివిజయాలుసొంతం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఐటిడిఎ అధికారులు స్పోర్ట్స్ , ఆశ్రమ పాఠశాలల పీడీ లు, సిబ్బంది , క్రీడాకారులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలి

## -ప్రిన్స్ టన్ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్










మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(నవంబర్.12),జనసముద్రం న్యూస్ పోచారం:-

తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా పోచారం ఐటి కారిడార్ పీఎస్ పరిధి చౌదరిగూడలోని ప్రిన్స్‌టన్ మహిళా ఇంజినీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఆందోళన చేశారు.స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కాలేజ్ గేట్ ముందు సిబ్బందిని బయటికి వెళ్లనివ్వకుండా విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...క్యాంపస్ రిక్రూట్ మెంట్ ట్రెనింగ్ (సిఆర్టి) ఫీజు పదివేలు కడితేనే ఫైనల్ ఇయర్ ఫీజు కట్టుకుంటామని లేదంటే ఆబ్సెంట్ వేస్తామని బెదిరిస్తున్నారని కాలేజ్ స్టూడెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు.మూడు,నాలుగు నెలల్లో తమ చదువు పూర్తయి బయటికి వెళ్లే ముందు కాలేజీ యాజమాన్యం తెచ్చిన సిఆర్టీ ఫీజు నిబంధనతో దాదాపు రెండు వందల ముప్పై మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయం చెయ్యాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# రైలు కిందపడి నరేష్ గౌడ్ అనే వ్యక్తి ఆత్మహత్య



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.12) జనసముద్రం :

ఘట్కేసర్ రైలు కిందపడి నరేష్ గౌడ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్తాపం చెంది నరేష్ గౌడ్ రైలు కింద పడిఆత్మహత్యకు పాల్పడ్డాడు.వరంగల్ జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన బోర సురేష్ కుమారుడు బోర నరేష్ గౌడ్.హైదరాబాద్ అమీర్పేట్ లో ఓ బట్టల దుకాణంలో పనిచేస్తున్నాడు.

# మదనపల్లెలో ఏం జరుగుతోంది..?

- యమున మృతదేహం గుట్టుగా తిరుపతికి తరలింపు
- కిడ్నీ రాకెట్ కేసులో ప్రాణాలు కోల్పోయిన "యమున" మృతదేహం కు పోస్టుమార్టం చేయకుండానే తరలించడంపై విమర్శలు
- పట్టణ ప్రజల్లో కట్టెల తెంచుకుంటున్న ఆగ్రహం

జనసముద్రం న్యూస్ , మదనపల్లి, నవంబర్ 12:-

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గురువారం ఇద్దరు మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో కిడ్నీ రాకెట్ ముఠా చేతల్లో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం కుచెందినయమున(29) మృత దేహాన్ని అధికారులు, మదనపల్లె జిల్లా ఆస్పత్రి మార్చురీ నుండి బయటకు తీసి గుట్టుచప్పుడు కాకుండా తిరుపతికి తరలించేశారు. ప్రతిపక్ష పార్టీలు శవ రాజకీయాలు చేసే అవకాశం ఉందన్న అనుమానంతో తిరుపతికి పంపించేశారని తెలిసింది. మదనపల్లెలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం, టమోటా మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాలకు రాష్ట్ర



ఆరోగ్య, పౌరసరఫరా శాఖల మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో మృతదేహాన్ని తిరుపతికి తరలించడంపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి.

# మున్సిపల్ ఆఫీసులో గృహ నిర్మాణాల అనుమతి పత్రాలు

## అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 12

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ ఆఫీసులో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, పిఎంఏవై అర్బన్ 2.ం పథకం ద్వారా అర్హులకు గృహ నిర్మాణాల అనుమతి పత్రాలను బుధవారం మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అర్హులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర మరియు కార్పొరేషన్ డైరెక్టర్,

మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ పలువురు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# వైస్సార్ సీపీ ప్రజా ఉద్యమాం కార్యక్రమానికి తరలి వెళ్లిన గోకవరం మండల వైసీపీ నాయకులు.



**గోకవరం. జనసముద్రం న్యూస్ నవంబర్ 12.**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు మరియు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కార్యక్రమం కాకినాడ రోడ్డు జగ్గంపేట శివారు కోనేటి చెరువు దగ్గర నుండి భారీ ర్యాలీగా వెళ్లి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోకవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శిలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పాటి రాంబాబు.




**గోకవరం. జనసముద్రం న్యూస్ నవంబర్ 12.**
గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైస్సార్ సీపీ నాయకులు, గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచం అందజేశారు. ఆయన వెంట వైసీపీ సీనియర్ నాయకులు నండూరి గంగాధర్, స్వామి ఉన్నారు.

# కిడ్నీ రాకెట్ వ్యవహారంతో మదనపల్లి గ్లోబల్ ఆస్పత్రి తాత్కాలికంగా మూసివేత




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 12:-**
కిడ్నీ రాకెట్ వ్యవహారంతో మదనపల్లి గ్లోబల్ ఆస్పత్రి తాత్కాలికంగా మూసివేత. ఇప్పటికే ఈ విషయంపై మదనపల్లి 2వ పట్టణ సిఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రమేష్ బాబు, అన్నమయ్య జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ మీడియా అధికారి దేవసిరోమణి, డాక్టర్ శ్రీధర్ బాబు,104 ఓఈ ప్రవీణ్ , డిప్యూటీ హెచ్ఈఓ రాజగోపాల్, ప్రాథమిక విచారణలో భాగంగా మదనపల్లి అపోలో డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.
అనంతరం గ్లోబల్ హాస్పిటల్ లో తనిఖీ చేసి ప్రాథమిక విచారణ ముగించారు.
అనంతరం విచారణ అధికారులు మీడియాతో మాట్లాడుతూ... ఘటనపై క్షుణ్ణంగా విచారించడం జరిగిందని, నివేదికను పై స్థాయి అధికారులకు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు మీడియాతో చెప్పుకొచ్చారు. ఆస్పత్రిని సీజ్ చెయ్యాలని అనుకున్నప్పటికీ పోలీసుల విచారణకు ఇబ్బంది అవుతుందని తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.

# శ్రీవారి ఆలయంలో ముఖమండపం అంతరాలయ దర్శనం పునరుద్ధరణ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 12 ద్వారకాతిరుమల ప్రతినిధి**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఐదేళ్ల క్రితం కరోనా కారణంగా అధికారులు శ్రీవారి అంతరాలయం దర్శనాన్ని అలాగే అమ్మవార్ల ముందు నుంచి భక్తులకు సాధారణ దర్శనాన్ని నిలిపివేశారు. భక్తుల కోరిక మేరకు తాజా పరిణామాల నేపథ్యంలో ముఖమండప దర్శనం, అంతరాలయ దర్శనం నవంబర్ 27 వ తేదీ నుండి భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి వస్తుందని మరియు భక్తులరద్దీని బట్టి లఘు దర్శనము ఏర్పాటు చేయబడునని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు.

# దేవగుడి పల్లెలో పేదల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**
రాయచోటి నియోజకవర్గం, దేవగుడిపల్లెలో పేదల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముందుగా లబ్ధిదారు హేమలత కుటుంబంతో కలిసి గృహ ప్రవేశం చేశారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.
గృహ ప్రవేశం సందర్భంగా హేమలత, ఆమె భర్త ఈశ్వర్‌కుముఖ్యమంత్రినూతనవస్త్రాలు బహుకరించారు. మరో లబ్ధిదారు షేక్ ముంతాజ్ బేగం నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. గృహప్రవేశ అనంతరం నమాజ్‌లో పాల్గొన్నారు.
ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు కూడా సీఎం నూతన వస్త్రాలు అందించారు. ఆ కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి కోసం అబ్రాడ్ వెళ్లిన ముంతాజ్ భర్త మహమ్మద్ షరీఫ్ వీడియో కాల్ ద్వారా ముఖ్యమంత్రితోమాట్లాడితనసంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు సీఎంను చూసేందుకు రాగా వారిని ఆప్యాయంగా పలకరించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**
అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం దేవగుడిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ గృహప్రవేశాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు చిన్నమండం దగ్గర హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనపర్తిలో నిరసన!

- **డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రజా పోరాటం గర్జన!**
- **పీపీపీ విధానం వెంటనే రద్దు చేయాలంటూ డిమాండ్**
- **తాసిల్దార్ కి వినతిపత్రంఅందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి..**



**జనసముద్రంన్యూస్:అనపర్తి,నవంబర్:12**
అనపర్తినియోజకవర్గంలోవైయస్ఆర్‌సీపీసమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో భారీ ప్రజా నిరసన ర్యాలీ ఘనంగా జరిగింది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనపర్తి పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి ప్రజలు, కార్యకర్తలు వేలాదిగా హాజరై తమ వ్యతిరేకతను గళమెత్తి వ్యక్తపరిచారు,ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీలలో పీపీపీ విధానం లేదని,పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్న ఈ ప్రైవేటీకరణ చర్యలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,నిర్మాణంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీలనుపూర్తిగాప్రభుత్వఆధ్వర్యంలోకొనసాగించాలని డిమాండ్ చేశారు.అనపర్తి నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల నుండి విస్తృతంగా సంతకాలు సేకరించామనితెలిపారు.
ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందచేశారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# కార్తీక మాసం సందర్భంగా ఆశ్రమంలో అద్భుత అన్నదానం పార్ల నందిని, వెంకట శివ ప్రసాద్ దంపతులు



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ నవంబర్ 12**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలం ఎల్లాయపల్లె గ్రామపంచాయతీ ఎల్లాయపల్లె వాస్తవ్యులు ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల మాజీ ఉపాధ్యాయులు ఎన్ ఆర్ ఐ ,సౌమ్యుడు పార్ల. శంకరయ్య, లక్ష్మీదేవి, దంపతులు వీరి తనయులు పార్ల వెంకట శివప్రసాద్ పార్లనందిని దంపతులు తండ్రి బాటలో తనయులు అన్న విధంగా పార్ల శంకరయ్య పార్ల లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పార్ల వెంకట శివప్రసాద్, పార్ల. నందిని దంపతులు 12=11=2025 న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు బాల బాలికలకు అద్భుతమైన ప్రత్యేకమైన కార్తీకమాసం సందర్భంగా కల్లర్ అన్నం ఉలగడ్డ కుర్మా, పేరుగు పచ్చడి , గోంగూర, తెల్ల అన్నం, సాంబార్, రసం, పెరుగు, లడ్డు, కారా, పాయసం, అరటిపండు తో కూడిన అన్నదానం జరిపించి, క్రిందటి సంవత్సరం పార్ల శంకరయ్య కుమార్తెలు పార్ల .అరుణ పార్ల .వాణి, తండ్రి పార్ల .శంకరయ్య ద్వారా అన్నదానం జరిపించారు అలాగే బాబాయ్ పార్ల చంద్రయ్య ఎన్.ఆర్.ఐ ద్వారా అన్నదానం జరిపించారు తండ్రి పార్ల శంకరయ్య బాటలో బాబాయ్ పార్ల చంద్రయ్య బాటలో తనయులు పార్ల వెంకట శివప్రసాద్ , పార్ల నందిని దంపతులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం జరిపించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వృత్తుల మధ్యన భోజనం చేసి మంచి శుభవార్తతో మరో సంవత్సరం అన్నదానం జరిపించుటకు తమరు ముందుకు రావాలని వెంకట శివప్రసాద్, నందిని దంపతులకు కార్తీక మాసం శుభాకాంక్షలు తెలిపి వారి కుటుంబ సభ్యులకు పెద్దలు పార్ల శంకరయ్య వారికి పార్ల లక్ష్మీదేవి వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు పార్లవారి కుటుంబమునకు ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవిత కాలమంత ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు తెలిపారు .

# గోకవరం మండలంలో పీఎం అవాస్ యోజన 2.0 గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు

- **పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం**
- **పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**
- **కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**






**గోకవరం. జన సముద్రం న్యూస్ నవంబర్ 12.**
జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.
కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. PM అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి," అని తెలిపారు.
ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు.
– కలెక్టర్ కీర్తి చేకూరి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశాలు చేసుకుంటున్నారనీ జిల్లా కలెక్టర్ కీర్తి తెలిపారు.
సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు.
ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం లో అభివృద్ధి పరుగులు పెడుతుంది అని, సూపర్ సిక్స్ విజయవంతం గా అమలు చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇరుకు వంతెనకు మోక్షం కల్పించండి మహాప్రభు..







- **తరచూ ట్రాఫిక్ జామ్ తో నరకయాతన అనుభవిస్తున్న వాహనదారులు, స్థానికులు**
- **నూతన వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేత.**

**గోకవరం జనసముద్రం న్యూస్ నవంబర్ 12.**
గోకవరం ఠాణా సెంటర్, దేవిచౌక్ సమీపంలో ఉన్న అతి పురాతనమైన ఇరుకు వంతెన స్థానంలో నూతన పెద్ద వంతెన నిర్మించాలని కోరుతూ, గోకవరం బీజేపీ నాయకులు బుధవారం కామరాజు పేట గ్రామానికి విచ్చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి ముఖ ద్వారమైన గోకవరం ఇరుక్కు వంతెన వారికి ఇదే ప్రధాన మార్గం అన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత వంతెన మాటను మర్చిపోయారన్నారు. అటు ఏజెన్సీ ప్రాంతానికి ఇటు మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ఇరుకు వంతెన 100 సంవత్సరాలు పైబడి బ్రిటిష్ కాలంలో అప్పటి రవాణా వ్యవస్థకు అనుకూలంగా నిర్మించారని, ప్రస్తుతంరవాణావ్యవస్థవిపరీతంగాపెరిగిపోయిందన్నారు. ఇరుకు వంతెన మీదగా నిత్యం వేలాదిగా వాహనాలు రాకపోలు సాగిస్తున్నాయని, ప్రస్తుతం వంతెనఇరుకుగాఉండటం,శిథిలావస్థకుచేరుకోవడం తో తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని. గంటల తరబడి వంతెనపై ఇరువైపులా రెండు కీలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయని అన్నారు.
108 అంబులెన్సు అత్యవసర వాహనాలు కూడా నిలిచిపోయి, తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కనీసం కాలినడకన నడిచి వెళ్ళడానికి కూడా అవకాశం లేకపోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, ఈ ఇరుకు వంతెనపై అనేక ప్రమాదాలు జరిగి, చాలామంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అలాగేఎప్పుడు,ఎటువంటిప్రమాదంసంభవిస్తుందోనని సంభవిస్తుందోననిబిక్కు బిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో వంతెన నిర్మాణానికి పనులు ప్రారంభించి, మధ్యలోనే వదిలేసారని అన్నారు.
తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఇరుకు వంతెన స్థానంలో నూతన పెద్ద వంతెనను నిర్మించాలని వినతి పత్రంలో కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, తటికొండ సురేష్, మందపాటి సతీష్, కేబుల్ రాజు,నండూరి దుర్గారావు, కాకర దుర్గారావు, ఆదం మణికంఠ, పిల్లి హర్ష, కొలుసు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి పార్థసారథి, మంత్రి మండిపల్లి తో టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలో చిన్న మండెం మండలంలోజరిగేముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా రాయచోటికు వచ్చిన మంత్రిని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రితో కలసి మాజీ డిసిసి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పుష్పగుచ్ఛిమిర్చిచిన్న మండలంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా రాయచోటికు వచ్చిన మంత్రిని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రితో కలసి మాజీ డిసిసి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పుష్ప కూర్చుమిచ్చి స్వాగతం పలికారు

## రేషన్ షాపులో రేషన్ బ్యాగులు పంపిణీ.... వనపర్తి గ్రామంలో బీటీ రోడ్డు ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణారెడ్డి





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా.**

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నూతన రోడ్డు నిర్మాణం మరియు రేషన్ షాపులో జనపనార తో తయారు చేసిన బ్యాగుల పంపిణి ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడపర్తి మాజీ సర్పంచ్ శ్రీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకూరి శ్రీకాంత్, షేక్ షా నూర్' ఎనిమినేటి శ్రీకాంత్ రెడ్డి, ముదుగుల ఆనందం జమ్మని ఇస్తారి సిలివేరు శ్రీనివాస్ పొండాల దయాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో రోడ్డు ప్రమాదం... ఒకరు మృతి మరొకరికి గాయాలు

**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 12**

గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.... మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన నందిపేట హర్షిత్ (18), అతని బంధువు త్రినేష్ కలిసి ద్విచక్ర వాహనంపై హుజురాబాద్ వైపు వస్తున్నారు. సిర్సపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోకి రాగానే వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ?ప్రమాదంలో హర్షిత్, త్రినేష్ ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి వారిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నందిపేట హర్షిత్ మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కరుణాకర్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

### బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటాం : కంటారెడ్డి తిరుపతిరెడ్డి



**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, నవంబర్ 12, మెదక్ జిల్లా:**

చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామానికి చెందిన మంగలి లక్ష్మణ్, అనారోగ్యం కారణంగా ఈరోజు ఉదయం మరణించాడు ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం, స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానా రామకృష్ణ, సుంకరి మల్లేశం గౌడ్, ద్యాప బాబుసాగర్, కాపు కృష్ణ, మోహన్, రాజ్ కుమార్, చంద్రాగౌడ్, భాను, ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు వడ్డేమాన్ బాలిక ఎంపిక..




**జనసముద్రం న్యూస్ 12 నవంబర్ బిజినపల్లి మండలం**

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. శిరీష ఉమ్మడి జిల్లా స్థాయిలో విద్యాశాఖ ద్వారా జరిగిన ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ 800 మీటర్ల రన్నింగ్ విభాగంలో మహబూబ్ నగర్ జరిగిన పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. మురళీ మోహన చార్యులు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీపతి విద్యార్థులను రాష్ట్రస్థాయి కి చేరుకునే విధంగా ఉన్నత శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. శిరీష ఎంపిక పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆమెను అభినందించారు.

## యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్




**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12) జనసముద్రం న్యూస్:**

భువనగిరి పట్టణ పరిధిలో గల రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం బి ఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ సోమచంద్ మాట్లాడుతూ ఫార్మసీరంగం భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకమైన పాత్ర పోషిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సేవా రంగంగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా అడుగు పెట్టిన ఫార్మసీ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా చదువు లో రాణించాలని మరియు తల్లిదండ్రులు పిల్లలకు తమ అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, హెచ్ ఓ డి రాజీవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీత, ఇస్మాయిల్, పారిజాత, ప్రియాంక, అమర్నాథ్, నాగరాజు, అనిత, హైమద్, మహేష్, బాలరాజు, శ్వేత, కృష్ణ, రవీందర్ శ్రీలత, ఉమా, శైలజ. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేదల ఆస్థి

- ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు..
- మీడియా సమావేశంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్




**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. అటువంటిది గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే5కళాశాలల్లోఅడ్మిషన్లు ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పూర్తి చేస్తే.. మాజీ సీఎం జగన కు మంచి పేరు వస్తుందనేదురుద్దేశ్యంతోప్రైవేటుకుకట్టబెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించలేమని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గమని విమర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పుడి స్తారనే స్పష్టత లేదన్నారు వైద్య విద్య అభ్యసించాలన్న కలపై బాటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే కుట్రలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే వైఎస్సార్ సీపీ తరపున పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మెడికల్ విద్యార్థులభవిష్యత్తుఅగమ్యగోచరంగామారిందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు ప్రజలకు మేలు జరిగేలా ఉండాలన్నారు. రాయచోటి ప్రాంతానికి మంచిపనులు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

గండికోట-కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులను జగన్ హయాంలో యాభై శాతం మేర పూర్తి చేయగలిగామన్నారు.

ఈ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతసేపూ అమరావతి నిర్మాణం అంటారే కానీ, రాయలసీమ అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నమండెం మండలపర్యటన ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి 50 మందికి మించి రాకూడదని పోలీసు అధికారులు తెలిపడంతో తాము సహకరిస్తామని చెప్పామని, వారి నిబంధనల మేరకు నడుచు కున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు

స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై ప్రజలలో ఎంత వ్యతిరేకత వుందో అర్థమవుతోందన్నారు. ఈ ప్రజా నిరసనలును చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు మంచిగా సేవలు అందిస్తుంటే వాటి పేరును చంద్రబాబు మార్చాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.

రాయచోటిలో శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## సీజనల్ లైవ్‌లీహుడ్ మ్యాపింగ్ కార్యక్రమం ఎంపీడీవో జి రెడ్డయ్య డిపిఎం వెంకట మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం నవంబర్ 12**

లక్కిరెడ్డిపల్లి మండలంలో మండల స్థాయి సీజనల్ లైవ్‌లీహుడ్‌మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉదయన, పశు సంవర్ధక, మత్స్య రంగాలకు సంబంధించిన

జీవనోపాధిలను గుర్తించి, వాతావరణ మార్పుల ప్రభావాలను చర్చించారు.

రైతులు, మహిళా సంఘాల సభ్యులులి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికా చర్యలపై సూచనలు అందించారు.

ఈ కార్యక్రమానికి జీ రెడ్డయ్య ఎంపీడీవో వెంకటమోహన్ డిపిఎం ప్రత్యేక హాజరయ్యారు. మాట్లాడుతూ, వాతావరణ మార్పుల కారణంగా ఎండలు, అనియంత్రిత వర్షాలు వంటి ప్రమాదాలు స్థానికవ్యవసాయంపైతీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ద్వారా రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు







అవలంబించేందుకుమరియుజీవనోపాధినిమెరుగుపర చుకునేందుకు సహాయం చేయడం లక్ష్యమని వివరించారు.

అదేవిధంగా, ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావాలంటే రైతులు, ప్రభుత్వ శాఖలు, మరియు భాగస్వామ్య సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంటల నిర్వహణ మరియు విపత్తు సిద్ధతకు సంబంధించి సమయానుకూల వాతావరణ సూచనలు స్థానిక స్థాయి ప్రణాళికలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖలు

సమన్వయంతో పనిచేసి వాతావరణ సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ బెంజర్ ,ఏవో రాజకుమారి , సింధూరి , హార్టికల్చర్ ఆఫీసర్, ఏపీ ఓ, తిరుపాల్, నీరాజన్ , నరసింహారెడ్డి , చందన, యశోద , హాజరయ్యారు. కార్యక్రమాన్ని రైతు సాధికార సంస్థ రైతు సాధికార సంస్థ ప్రతినిధులు , ప్రాజెక్ట్ బృందం సమన్వయంతో నిర్వహించారు.

## ఎమ్మెల్యే సారు గొంతు ఎండుకొస్తున్న ...గుక్కెడు నీరు ఇవ్వరా.!

- ఆర్డిటి చెరువు లీకేజ్ నీరే తమకు సేదు తీరడానికి శరణ్యంగా వైనం .
- శ్రీరామ్ రెడ్డి ట్యాంకు వద్ద మహిళలు రోడ్డుపై గంటసేపు బేతాయింపు.
- ఎంపీడీవో కార్యాలయం ముట్టడించిన మహిళలు.
- యు ఆర్ డి అధికారి హమి.
- శాంతించి వెనుతిరిగిన మహిళలు.

**కుందుర్పి, నవంబర్ 12, జనసముద్రం న్యూస్:**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో కనసవ్వ గుట్ట దర్గా కాలనీలలో గత పదహైదు ఎళ్ళుగా తాగునీటిసమస్యతోతేవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నా మని ఆ గ్రామస్తులు , మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమినేని, సురేందర్ బాబు సారు మీరైనా తమ గొంతు ఎండు కోస్తున్న గుక్కడ నీరు ఇవ్వరా అని ఆ కాలనీవాసులు,మహిళలుసూటిగా ప్రశ్నించారు.

తొలత మా కాలనీలలో తాగునీటి సమస్య జటిలంగా మారినఅధికారులు,ప్రజాప్రతినిధులుపట్టించుకోవడం లేదని నిరసిస్తూ శ్రీరామ్ రెడ్డి ట్యాంకు వద్ద మహిళలు కాలి బిందలును చేతబూనీ గంటసేపు రోడ్డుపై అడ్డంగా బేటాయించి నిరసన వ్యక్తం చేశారు.

తద్వారా పోలీసులు జోక్యం చేసుకొని నీటి సమస్య పరిష్కారానికి ఇక్కడ బేటా ఇస్తే సమస్య పరిష్కారం కాదని,మీరుఎంపీడీవో కార్యాలయం ముట్టడించాలని కోరారు. అక్కడ నుంచి ట్రాక్టర్ వాహనంలో 50 మంది మహిళలు, పురుషులు ఎంపీడీవో కార్యాలయం ముట్టడించారు. నీటి సమస్యను పలు ఏళ్లగా జఠిలంగా ఎదుర్కొంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోరా అని సూటిగా ప్రశ్నించారు. నీటి అద్దడం నివారించాలని






గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచు అధికారుల దృష్టికి పలమార్లు తీసుకొచ్చిన ఫలితం లేదన్నారు. ప్రజయిత సమస్యలైనా కాలనీలో తాగునీరు, రోడ్డు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, పరిశుభ్రత సౌకర్యం కల్పించాలని అధికారులును కోరుతామన్నారు. నాయకులకు తమ సమస్య పట్టదని, కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తమ వద్దకు ప్రత్యక్షమై ఓట్లు వేయాలని అడుగుతారని, తమ సమస్య మాత్రం పరిష్కరించరని మహిళలు ఈ ఓ ఆర్ డి తో ఏక కరువు పెట్టారు. శ్రీరామ్ రెడ్డి నీటి సరఫరా సక్రమంగా కావడం లేదని ఆందోళన చెందారు. ప్రస్తుతం గ్రామంలోకి సరఫరా అవుతున్న ఆర్డిటి వాటర్ పైప్లైన్ నుంచి లీకేజీ నీరునే ఆ కాలనీవాసులు నీటి దాహార్తిని చేదు తీరుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కార్యదర్శి కళ్యాణదుర్గం శాసనసభ్యులు దృష్టికి నీటి సమస్య పరిష్కరించమని ఆకాలనీప్రజలు మొరపెట్టుకున్న స్పందించలేదన్నారు . ప్రస్తుతం వారానికో లేదా పది రోజులకు ఒకసారి ట్యాంకవాటర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారన్నారు. తద్వారా తమ కాలినేల్లో ఐదు నుంచి 800 మంది ప్రజలు తాగునీటి సమస్యతో పడే ఇక్కట్లు వర్ణన తీతంగా నెలకొన్న అన్నారు.

ఆర్డిటి పైప్ లైన్ కు తమ కాలినేలకు నీటి

సరఫరాయాలే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, ఆర్డబ్ల్యూఎస్, యు ,ఓ,ఆర్ ,డి , గ్రామ కార్యదర్శి, అధికారులను డిమాండ్ చేశారు. ట్యాంకర్ నీటి సరఫరాకు ఎవరు డబ్బులు ఇవ్వొద్దని, ఎవరైనా డబ్బు అడిగితే తమ దృష్టికి చదవని ద్వారా సమాచారం చేరవేయాలని ఆయన కోరారు. ఇక మీదట నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అవసరమైతే నీ కాలనీలో బోర్ తవ్వించడానికి, ప్రత్మమాయ చర్యలు తీసుకుంటామని యుఓ ఆర్ డి మహిళలకు భరోసా ఇవ్వడంతో వారు శాంతించి వెను తిరిగారు. అనంతరం ఉప ఎంపీడీవో, హరికృష్ణ బాలాజీకి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని వారు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనసవ్వ గుట్ట, దర్గా కాలనీ లు ,మహిళలు ,ఆ గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల స్థల పరిశీలన

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (నవంబర్.12)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ నేషనల్ హైవే మైసమ్మ గుట్ట దగ్గర నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల గురించి నేషనల్ హైవే రోడ్డు అథారిటీ అధికారులు స్థల పరిశీలన నిమిత్తం మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్,ఏనుగు సుదర్శన్ రెడ్డి లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి,రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,జేఏసీ నాయకులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా,ఎండి సిరాజ్,మైసమ్మ గుట్ట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,నవంబర్, 13.2025

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలి

## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి భాషిపాక పవన్




**మహబూబాబాద్ జిల్లా ప్రతి జనసముద్రం న్యూస్ నవంబర్ 12**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బాలుర కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి భాషిపాక పవన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు గత కొన్ని సంవత్సరాల నుండి వెళ్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందిగా మారిందని వాపోయారు మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎంతమంది ఎమ్మెల్యేలు మారిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గురించి పట్టించుకునే నాధుడే ఇలా లేదని అన్నారు కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు తాజ్ నవీన్ పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మణ్ జస్వంత్ వరుణ్ సన్నీ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి అమ్ముతున్న నలుగురు యువకులపై కేసు నమోదు: మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 12**
మహబూబాబాద్ పట్టణంలో టౌన్ ఎస్ఐ టి . అశోక్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పత్తిపాకలో గల ఒక ఇంటిలో తనిఖీలు చేయగా అక్కడ నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారిపేర్లు 1) మండల సంతోష్ కుమార్, కోయచెలక (గ్రామం, ఖమ్మం 2) షేక్ షకీల్ కంకరబోర్డు కాలనీ, మహబూబాబాద్, 3) గుగులోతు అనిల్, గండి తండ, కొల్లాపూర్ గూడూరు మం,, 4) ఇస్లావత్ సాయి గణేష్ ఏ గణేష్ మార్కండేయ టెంపుల్ కాలనీ, మహబూబాబాద్ అని చెప్పి వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి స్థానిక యువకులకు ఎక్కువ ధరలకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు..వారిని చెక్ చేయగా, వారి వద్ద నుంచి ఒక ప్యాకింగ్ చేసిన కవర్ ని సుమారు 85,000/- రూ,,ల విలువైన ఒక కిలో 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, నలుగురు యువకుల వద్ద నుండి 4 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

## ఇంటర్ పరీక్ష ఫీజును ఈనెల 14 లోపు చెల్లించండి: ప్రిన్సిపల్ సత్యనారాయణ



**పినపాక, నవంబర్ 12,జన సముద్రం న్యూస్.**
ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజును ఈనెల 14 లోపు లేట్ ఫీజు లేకుండా చెల్లించవచ్చని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక జూనియర్ కళాశాలలో మాట్లాడారు. రూ.100 ఫైన్ తో ఈ నెల 16 నుండి 21 వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. రూ.500తో ఈ నెల 26 నుంచి డిసెంబర్ 1 వరకు, రూ.2వేల జరిమానాతో డిసెంబర్ 10 నుంచి 15 వరకు స్వీకరిస్తారన్నారు. ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు రూ.100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. జనరల్ స్టూడెంట్స్ కు రూ.630, ఫస్టియర్ ఒకేషనల్ కి రూ.870, సెకండియర్ ఆర్ట్స్ కు రూ.630, సెకండియర్ సైన్స్, ఒకేషనల్ కి రూ.870 చెల్లించాలన్నారు. సకాలంలో విద్యార్థులు ఫీజు చెల్లించాలని కోరారు. పినపాక జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. స్టడీ హవర్స్ తో పాటు, విద్యార్థుల చదువుకు ఉపయోగపడేలా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పంపాలని కోరారు.

## క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల సర్వే జరపాలి: ఎంపీడీవో సంకీర్త్.



**పినపాక,నవంబర్ 12,జన సముద్రం న్యూస్.**
ఇందిరమ్మ ఇంటి సర్వే అనేది సొంత ఇల్లు లేని పేదల కోసం చేపట్టిన ఒక కార్యక్రమం అని పినపాక ఎంపీడీవో సంకీర్త్ అన్నారు. బుధవారం పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తోందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఈ సర్వే జరుగుతుందన్నారు. సెక్రటరీలకు మొబైల్ యాప్ ద్వారా వచ్చిన పూర్తి సర్వేను పూర్తి చేయాలని కోరారు. వారం రోజుల్లో గా ఈ సర్వేను పూర్తి చేసి పూర్తి నివేదిక అందజేయాలని కోరారు.
మొబైల్ యాప్‌ను ఉపయోగించి క్షేత్రస్థాయిలో సర్వే జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపిఓ వీరభద్రస్వామి, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**జనసముద్రం న్యూస్ నవంబర్:12 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుచున్న నవంబర్12 వ తారీఖు నుండి 19 వరకు జరుగుతున్న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం అడిషనల్ కలెక్టర్ విద్యా చందన లోకల్ బాడీస్ అలాగే జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులు ఆదరణకు నోచుకోవడం లేదని కొంతమంది కుటుంబ సభ్యులు వృద్ధులను పోషణ బాధ్యతలు నిర్వహించకుండా వారిని హింసిస్తున్నారని వయో వృద్ధులకు ఉన్న చట్టం హక్కును అందరికీ తెలిసేలా ఈ వారం రోజులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వర రావు సందీప్ బ్రహ్మ కుమారి మహేశ్వరి సిడిపివోలు పద్మ లక్ష్మీ ప్రసన్న కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్ నరేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఆలయంలో దర్శనాలు బంద్.. ఎల్ ఈ డి స్క్రీన్ పైనే రాజరాజేశ్వరుడి దర్శనం

- భీమన్న గుడిలో కోడె మొక్కులకు ఏర్పాట్లు
- బుధవారం తెల్లవారు జాము నుంచి అమల్లోకి
- చురుకుగా ఆలయ అభివృద్ధిబి పనులు

**జనసముద్రం న్యూస్ వేములవాడ నవంబర్ 12**
వేములవాడ: దక్షిణ కాశీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇవాళ వేకువజాము నుంచి భక్తుల దర్శనాలను నిలిపివేశారు.
ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో.. భక్తులు ఆలయంలోకి ప్రవేశించకుండా ముందు భాగంలోని ప్రధాన గేటు వద్ద ఇనుప రేకులను అమర్చారు. ఆలయం చుట్టూ పలు ప్రాంతాలలో భక్తులు లోనికి రాకుండా ఇప్పటికే ఇనుప రేకులు అమర్చారు. భక్తుల దర్శనాల నిమిత్తం ఆలయం ముందు భాగంలో స్వామివారి ప్రచార రథం వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు.
భీమేశ్వరాలయంలో భక్తుల దర్శనాలతో పాటు కోడె మొక్కులు ఆర్జిత సేవలను ఇప్పటికే ప్రారంభించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు నెల రోజుల నుంచి ఆలయ పరిసరాలలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దక్షిణం, ఉత్తర భాగాలలో ప్రాకారం.. పడమర వైపు ఉన్న నైవేద్యశాల, ఆలయ ఈవో కార్యాలయం ఇప్పటికే తొలగించారు.
ఈ క్రమంలో తాజాగా ఇవాళ తెల్లవారుజామున మెయిన్ గేట్‌ను ఇనుప రేకులతో మూసివేశారు.



## నవంబర్ 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ /సంఘం(ఏఐకేఎంఎస్ )తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ నవంబర్ 12**
మహబూబాబాద్ జిల్లా లో ఈనెల 15న నల్లగొండ లో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు స్టేషన్ కేసముద్రంలో ఆవిష్కరించడం జరిగింది ఈసందర్భంగా సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకుల కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లాకు పోరాటాల ఖిల్లాగా పేరుగాంచింది ఆయన అన్నారు.అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుపుకోవడం అంటే ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేసుకొని ముందుకు వెళ్ళడమే అని ఆయన అన్నారు.
భారత దేశంలో రైతు కూలీలు, కౌలు రైతులు




దోపిడీ,పీడనలనుండివిముక్తిపొందడానికిసమరశీల మైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.
పాలకుల విధానాలు ఒకవైపు,ప్రకృతి వైపరిత్యాలు మరోవైపురైతులనుఆర్థికంగా ఎంతో కుంగదీశాయని, వీటివలన రాష్ట్రంలో కోట్లాది రూపాయల పంట నష్టం కలిగిందని,ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోక పోగా రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరచి అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని,పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.
ఇంకా ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎస్.కె .పెద్ద మౌలాన.ఇమామ్. మౌలాన.పెద్ద హుస్సేన్.చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లల వ్యాక్సినేషన్ కు షెడ్యూల్ తప్పనిసరి: డాక్టర్ దుర్గా భవాని, డాక్టర్ శృతి.





**పినపాక, నవంబర్ 12,జనసముద్రం న్యూస్.**
పిల్లలకు వ్యాక్సినేషన్ షెడ్యూల్ తప్పనిసరి అని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి తెలిపారు. బుధవారం పినపాక జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాక్సిన్లు ఇవ్వడం అనేది పిల్లలను కేవలం వ్యక్తిగత వ్యాధుల నుంచి రక్షించడమే కాక రోగనిరోధక శక్తిని పెంచి సమాజాన్ని రక్షిస్తుందన్నారు. పోలియో, మీజిల్స్ (తట్టు), టీబీ (క్షయ), హెపటైటిస్ వంటి అనేక వ్యాధులు టీకాల కారణంగానే అదుపులోకి వచ్చాయన్నారు. అంతేకాదు ప్రాణాంతక వ్యాధుల నివారణకు రోగ నిరోధక శక్తి పెంపు ,ఆసుపత్రి ఖర్చుల తగ్గింపు, మెరుగైన బాల్యం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం టీకాలు తప్పనిసరిగా అవసరం అని వారు తెలిపారు. చిన్నారులను రక్షించేందుకు ప్రభుత్వం తప్పనిసరి చేసిన జాతీయ టీకా కార్యక్రమం గురించి ప్రతి తల్లిదండ్రి ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. టీకా షెడ్యూల్ గురించి సమీపంలో గల ఆశా కార్యకర్తను గాని, పల్లె దవాఖానాల్లో గాని సంప్రదించవచ్చు అని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి చేతులమీదుగా ట్రైనింగ్ సర్టిఫికేట్ అందుకున్న మానుకోట జిల్లా పీఆర్వో కుశల్ కుమార్ కుందోజు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 12**
మహబూబాబాద్ జిల్లా తెలంగాణ పోలీస్ పీఆర్వో ల మూడురోజుల శిక్షణ శిబిరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి చేతులమీదుగాసర్టిఫికేట్అందుకున్నమహబూబాబాద్ జిల్లా పీఆర్వో కుశల్ కుమార్ కుందోజు.
ఈ సందర్భంగా డీజీపీ పిఆర్ఓ లను ఉద్దేశించి మాట్లాడుతూ
"ప్రజలతో పోలీసులు కలిపే వంతెనలుగా పీఆర్వో లు వ్యవహరించాలి. ప్రతి సంఘటనలో పోలీస్ శాఖ నిజమైన ప్రతిఛాయను సమాజానికి చేరవేయడం మీ



ప్రధానబాధ్యత. మీమాట,మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారాన్ని సరిగ్గా, సమయానికి అందించడం ద్వారానే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుంది. సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ చాలా కీలకం" అని పేర్కొన్నారు.
అలాగే, పీఆర్వో లకు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ప్రాథమిక స్థాయిలో వినియోగించి, పోలీస్–ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో పాటు వివిధ జిల్లాల పీఆర్వో లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ 'కోటి సంతకాల' ప్రజా ఉద్యమం










**అనంతపురం, జనసముద్రం న్యూస్**
ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' ప్రజా ఉద్యమం అనంతపురంలో ఉధృతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

**ముఖ్య అంశాలు:**
ర్యాలీ ప్రారంభం: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి టవర్ క్లాక్ సర్కిల్ వరకు చేరుకున్నారు.
పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ నగర ఉపాధ్యక్షులు మహాలక్ష్మి శ్రీనివాస్, పి.వి. రమణారెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
వినతి పత్రం సమర్పణ: ర్యాలీ అనంతరం వైఎస్సార్‌సీపీ బృందం ఆర్డీఓ గారికి (రెవెన్యూ డివిజనల్ అధికారి) ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల' ప్రజా ఉద్యమానికి సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు.
ఈ ప్రజా ఉద్యమం ద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని,ప్రైవేటీకరణనిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది.

# ఆన్‌లైన్‌లో ఆటల వలన కుటుంబాలు జీవితాలు ఛిద్రమవుతున్నాయి

- వ్యసనమైతే నష్టపోయేది మీరో ఒక్కరు కాదు మీ కుటుంబంకూడ
- దురాశ దుఃఖానికి కారణం
- జన్నారం ఎస్సై గొల్లపల్లి అనుష
- జన సముద్రం న్యూస్ రిపోర్టర్ తో ప్రత్యేక కథనం




**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

ఇప్పుడున్న ఆధునిక కాలంలో యువత స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి తక్కువ డబ్బుతో ఎక్కువ డబ్బు పొందాలని అత్యాశతో యువత చెడుదోవాలకు వెళ్లి ఆన్లైన్లో గేమ్లు ద్వారా వాటికి వ్యసనమై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనుష జన సముద్రం న్యూస్ రిపోర్టర్ తో ప్రత్యేక కథనం లో తెలిపారు.

ఆన్‌లైన్‌లో ఆటలకు యువకులే కాకుండా 50,60 వయసు వాళ్ళు కూడా బానిసలు అవుతున్నారని తెలిపారు.వాటివల్ల జీవితాలు ఛిద్రమవుతున్న అయితున్నాయని జన్నారం ఎస్ ఐ గొల్లపల్లి అనుష అన్నారు. బుధవారం రోజున జనసముద్రం న్యూస్ రిపోర్టర్ తో ఆన్లైన్ ఆటల ద్వారా నష్టపోయే వారికి చిన్న సూచనలు చెప్పారు. ఇందులో ముఖ్యంగా ఆడేవారే కాకుండా ఖాళీగా ఉన్న వాళ్లను సైతం రెచ్చగొడుతూ ఆటలోకి దింపుతున్నరు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో అమాయకులు మోసపోతున్నారు.

ఈ బెట్టింగ్ యాప్‌లను వ్యసనంగా మార్చుకుని అధిక వడ్డీలకు అప్పులు చేసి భారీ మొత్తంలో కూరుకుపోతున్నారు. బెట్టింగ్‌లకు బానిసగా మారిన యువకులు ఆత్మహత్య చేసుకుటున్నారు.

ఈ సంఘటనలు కొన్ని కొన్ని జిల్లాలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ ఘటనలతో వారి బంధువులు, స్నేహితులు ఒక్కసారిగా షాక్‌కు గురవుతున్నారు.

**పుట్టగొడుగుల్లా బెట్టింగ్ యాప్స్**

మొబైల్ ఓపెన్ చేస్తే చాలు..మట్కా 'వన్ ఎక్స్‌బెట్, మెగాపరి, మోస్ట్‌బెట్, పరిపేస, పరిమ్యాచ్, 10సీఆర్ఐసీ, మెల్‌బెట్, మేట్‌బెట్, 1ఎక్స్‌బెట్, బీసీ డాట్‌గేమ్, 22 బెట్స్, రాజా బెట్స్, స్టేక్ డాట్ కమ్, డఫ్ఫా బెట్' వంటి ఎన్నో అఫీషియల్, అన్‌అఫీషియల్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. యూట్యూబ్, సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో రూ.100 పెడితే రూ.1000 ఇస్తామంటూ బెట్టింగ్ యాప్స్ యాడ్స్‌పురుతో మోసం చేస్తున్నారు. చేపకు గాలం వేసినట్లు కొత్త కస్టమర్లకు మొదట్లో రూ.100 రూ.200, రూ.1000కు రూ.2000 వేలు, రూ.3000 వేలు ఇస్తూ మెల్లగా యువతను ఊబిలోకి లాగుతున్నారు.

**ఆర్థికంగా చితికిపోతున్నారు**

ప్రస్తుతం యువత పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలూఆన్‌లైన్‌బెట్టింగ్‌గేమ్స్‌లోకూరుకుపోతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువతకే పరిమితవ్వగా, ఇప్పుడు అది ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బ్యాంకర్లు.. ఇలా తేడా లేకుండా ప్రతిఒక్కరూ బెట్టింగులు ఆడుతున్నారు. అయితే ఈ బెట్టింగులు ఆడేవారిలో 99 శాతం మంది చేతులు కాల్చుకుని ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగులోభారీగాసంపాదించవచ్చనిఅనుకుంటున్నారు. అప్పులు తీర్చే అవకాశం లేక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటున్నారు.

ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి కారణాలతోపాటు ఆ యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్ ఏ విధంగా ఆడారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఇంత జరుగుతున్న బాధితులు పోలీసులను ఎందుకు ఆశ్రయించలేక పోతున్నారో కూడా విచారిస్తున్నారు.

**బ్యాన్ చేయలేని పరిస్థితి**


నిజానికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ అన్నీ ఇల్లీగల్ అని చెప్పలేం. చట్టపరంగా గేమ్ ఆఫ్ ఛాన్స్, గేమ్ ఆఫ్ స్కిల్ అని ఉంటాయి. గేమ్ ఆఫ్ ఛాన్స్ అన్నీ దాదాపు ఇల్లీగల్. గేమ్ ఆఫ్ స్కిల్ అన్నీ దాదాపు లీగల్ అని చెప్పవచ్చు. దీంతో దేశవ్యాప్తంగా ఇలాంటి యాప్స్‌ను ఇల్లీగల్ అని ప్రభుత్వం ప్రకటించలేని, బ్యాన్ చేయలేని పరిస్థితి. ఎక్కడో జరిగే గేమ్స్ ఎలా జరుగుతున్నాయో కూడా మనకు తెలియదు. వాటిలో డబ్బులు పెట్టి ఎక్కువ మొత్తంలో కోల్పోతుంటారు. కేంద్రం ఇల్లీగల్ బెట్టింగ్స్ యాప్స్ విషయంలో నిర్ణయం తీసుకోకపోవడం కూడా ఓ కారణంగా కొందరు పోలీసు అధికారులు చెప్తున్నారు.అని అన్నారు.

**అవగాహన కల్పిస్తున్నా.. మార్పు రావడం లేదు**

యువకుడు సెల్‌ఫోన్, బ్యాంకు ఖాతాల ద్వారా బెట్టింగులకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుంటున్నామని ఆమె తెలిపారు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడటంతో బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై దృష్టి సారించాం. సైబర్ మోసాలు, బెట్టింగ్‌లలో దురాశ ఉన్నచోటే ఎదురుదెబ్బ తగులుతుంది. 1:5, 1:10 చొప్పున పైసలు ఇస్తామంటే అది మోసం చేయడమే. కెపాసిటీని మించి డబ్బులు పెడుతూ భారీగా మోసపోతున్నారు. రూ.10వేలు అయితే అదృష్టం కలిసి వస్తుందని రూ.లక్ష బెట్టింగ్ పెడుతున్నారు. కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేసుకోవాలి. ఎంత అవగాహన కల్పిస్తున్నా.. యువతలో మార్పు రావడం లేదని జన్నారం ఎస్ ఐ గొల్లపల్లి అనుష తెలిపారు.

# పలువురికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.12)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ కొలను శివారెడ్డి సతీమణి కీర్తిశేషులు కొలను పద్మమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బ్రాహ్మణపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గూడూరు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కొండమడుగు గ్రామ వాస్తవ్యులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్,కృష్ణమూర్తి గౌడ్ ల తండ్రి కీర్తిశేషులు ఎరుకల పెంటయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎరుకల బిక్షపతి గౌడ్,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,బత్తుల శ్రీనివాస్ గౌడ్,దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్,బండమీది బాల నరసింహ గౌడ్,ఎండి సుప్రజెంట్,ఎరుకలు మహేష్ గౌడ్,అరియ శ్రీధర్,బండమీది బలరాం గౌడ్,కెపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ




**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామంలోని శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో 18 మంది నిరుపేద కుటుంబాలకు సుమారుగా రూ.46,000/= వేల విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశామని

ఈ సేవా కార్యక్రమాన్ని సంస్థ ఫౌండర్ అండ్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్, సేపురి గోపాల్ తెలిపారు.

ఈ సందర్భంగా సేపురి గోపాల్ మాట్లాడుతూ, "శివశక్తి సంస్థ 2023 శివరాత్రి రోజున స్థాపించబడింది. స్థాపననాటి నుంచీ గ్రామంలోని పేదవారి సమస్యలు, అవసరాలు కమిటీ దృష్టికి వచ్చినప్పుడల్లా వీలైనంత సహాయం అందిస్తూ, సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంది" అని అన్నారు.

అలాగే విరాళదాతలను ఉద్దేశించి మాట్లాడుతూ, "మీరు పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి శుభసందర్భాల్లో అందించే చిన్న విరాళం కూడా ఒక కుటుంబానికి ఆశాకిరణంలా మారుతుంది. మీరు అందించే ప్రతి రూపాయి ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తుంది. మీలాంటి దాతలే సంస్థకు బలం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మరింతమంది నిరుపేదలకు తోడుగా నిలుస్తాం" అని అన్నారు.

కార్యక్రమ నిర్వహణలో ఉప్పు సురేష్, ఉప్పు భూమరెడ్డి పాత్ర పోషించగా, గ్రామ ప్రజలు, విరాళదాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిఘా సంస్థల వైఫల్యమే ఎర్రకోట దగ్గర బాంబు పేలుళ్లు
# డబుల్ ఇంజన్ సర్కార్ బాధ్యత వహించాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**జనసముద్రం న్యూస్ నవంబర్:12**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

నిఘా సంస్థల వైఫల్యమే ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లకు కారణమని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరమని అన్నారు పదమూడు మంది ప్రాణాలు కోల్పోవడం అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించిందన్నారు

ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు గత పదేళ్లలో పుల్వామా పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి తాను ముందస్తు హెచ్చరికలుచేసినాకేంద్రంలోనిహోం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్లు ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారనీ గుర్తు చేశారు కేంద్ర బీజేపీ కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదండలందించేవేనని విమర్శించారు దేశ భద్రత బాధ్యత కేంద్ర హోం మంత్రిత్వశాఖదేననిఅన్నారు కనుక కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉందని అయినా దేశ రాజధానిలో జరిగిన ఉగ్రదాడిని అడ్డుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు బాంబు పేలుళ్లకు కారణమైన దోషులను శిక్షించాలని డిమాండ్ మచ్చ చేశారు

# ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు 2025
# విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం ఐటిడిఎ ఆద్వర్యంలో కేబీ కాంప్లెక్స్ లో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు ముగిసాయి , విజేతలుగా నిలిచిన ప్లేయర్స్ నీ ఎమ్మెల్యే అభినందించారు , బహుమతులు అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన జిల్లా నుండి విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడుతూ ఎందరో క్రీడాకారులు విజేతగా నిల్చిన ఉట్నూర్, నిర్మల్, బోథ్. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలోపోటీపడివిజయాలుసొంతం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఐటిడిఎ అధికారులు స్పోర్ట్స్ , ఆశ్రమ పాఠశాలల పీడీ లు, సిబ్బంది , క్రీడాకారులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలి
# -ప్రిన్స్ టన్ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్











**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(నవంబర్.12),జనసముద్రం న్యూస్ పోచారం:-**

తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా పోచారం ఐటి కారిడార్ పీఎస్ పరిధి చౌదరిగూడలోని ప్రిన్స్టన్ మహిళా ఇంజినీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్ ఆందోళన చేశారు.స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కాలేజ్ గేట్ ముందు సిబ్బందిని బయటికి వెళ్లనివ్వకుండా విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...క్యాంపస్ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ (సిఆర్టి) ఫీజు పదివేలు కడితేనే ఫైనల్ ఇయర్ ఫీజు కట్టుకుంటామని లేదంటే అబ్సెంట్ వేస్తామని బెదిరిస్తున్నారని కాలేజ్ స్టూడెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు.మూడు,నాలుగు నెలల్లో తమ చదువు పూర్తయి బయటికి వెళ్లే ముందు కాలేజీ యాజమాన్యం తెచ్చిన సిఆర్టీ ఫీజు నిబంధనతో దాదాపు రెండు వందల ముప్పై మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయం చెయ్యాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# రైలు కిందపడి నరేష్ గౌడ్ అనే వ్యక్తి ఆత్మహత్య



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.12) జనసముద్రం :**

ఘట్కేసర్ రైలు కిందపడి నరేష్ గౌడ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్తాపం చెంది నరేష్ గౌడ్ రైలు కింద పడిఆత్మహత్యకు పాల్పడ్డాడు.వరంగల్ జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన బోర సురేష్ కుమారుడు బోర నరేష్ గౌడ్.హైదరాబాద్ అమీర్పేట్ లో ఓ బట్టల దుకాణంలో పనిచేస్తున్నాడు.

# మదనపల్లెలో ఏం జరుగుతోంది..?

- యమున మృతదేహం గుట్టుగా తిరుపతికి తరలింపు
- కిడ్నీ రాకెట్ కేసులో ప్రాణాలు కోల్పోయిన "యమున" మృతదేహం కు పోస్టుమార్టం చేయకుండానే తరలించడంపై విమర్శలు
- పట్టణ ప్రజల్లో కట్టెల తెంచుకుంటున్న ఆగ్రహం




**జనసముద్రం న్యూస్ , మదనపల్లి, నవంబర్ 12:-**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గురువారం ఇద్దరు మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో కిడ్నీ రాకెట్ ముఠా చేతల్లో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నం కుచెందినయమున(29) మృత దేహాన్ని అధికారులు, మదనపల్లె జిల్లా ఆస్పత్రి మార్చురీ నుండి బయటకు తీసి గుట్టుచప్పుడు కాకుండా తిరుపతికి తరలించేశారు. ప్రతిపక్ష పార్టీలు శవ రాజకీయాలు చేసే అవకాశం ఉందన్న అనుమానంతో తిరుపతికి పంపించేశారని తెలిసింది. మదనపల్లెలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం, టమోటా మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాలకు రాష్ట్ర ఆరోగ్య, పౌరసరఫరా శాఖల మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో మృతదేహాన్ని తిరుపతికి తరలించడంపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి.

# మున్సిపల్ ఆఫీసులో గృహ నిర్మాణాల అనుమతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 12**

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ ఆఫీసులో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, పిఎంఏవై అర్బన్ 2.౦ పథకం ద్వారా అర్హులకు గృహ నిర్మాణాల అనుమతి పత్రాలను బుధవారం మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అర్హులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర మరియు కార్పొరేషన్ డైరెక్టర్,
మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ పలువురు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram